


epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 183 | 11-08-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో

# పర్యటించిన సీఎం

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ యంత్రాంగం సూచన

వివరాలు 2లో..





## డోనాల్డ్ ట్రంప్ భారతదేశ వృద్ధిని అంగీకరించలేకపోతున్నారు

### కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మీద భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ వృద్ధిని ట్రంప్ అంగీకరించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఇవాళ మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో ఒక కార్యక్రమానికి హాజరైన రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ పై ట్రంప్ విధించిన అధిక సుంకాలను మంత్రి తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ శక్తులు భారతదేశ వేగవంతమైన వృద్ధిని చూసి అసూయపడుతున్నాయని పేర్కొన్నారు.

వార్త 2లో

పేజీ 2లో



# చిన్న పట్టణాలకూ ఐటీ...

- కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్
- ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన
- చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం
- స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం

## పుతిన్ మైండ్‌గేమ్.. అమెరికా గూఢచార

# సంస్థకు ఇరకాటం!

అమెరికాకు షాకిచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్
సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడికి 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకం
రష్యా తరపున ఉక్రెయిన్ యుద్ధంలో మరణించాడని ప్రకటన
ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్‌కు పతకాన్ని అందజేత
ఇది పుతిన్ మైండ్‌గేమ్ అని భావిస్తున్న విశ్లేషకులు
యువకుడికి మానసిక సమస్యలున్నాయని తెలిపిన సీఐఏ

వివరాలు 2లో..





# జపాన్‌లో లాగే నాకూ రిటైర్మెంట్ ఉండదు: మల్లారెడ్డి

వార్త 2లో

## బీజేపీలో చేరిన మాజీ

# ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

కాషాయ దళంలో చేరిన గువ్వల బాలరాజు
హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర చీఫ్
గువ్వలతో పాటు మరికొందరు నియోజకవర్గ నేతలు కూడా బీజేపీలో చేరిక
బీఆర్ఎస్‌లో సరైన గుర్తింపు లేదనే అసంతృప్తితో ఉన్న గువ్వల
ఆయన చేరికతో తమ పార్టీ మరింత బలపడుతుందన్న బీజేపీ నేతలు



వార్త 2లో

# డోనాల్డ్ ట్రంప్ భారతదేశ వృద్ధిని అంగీకరించలేకపోతున్నారు : కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్

**భోపాల్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మీద భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ వృద్ధిని ట్రంప్ అంగీకరించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఇవాళ మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో ఒక కార్యక్రమానికి హాజరైన రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ పై ట్రంప్ విధించిన అధిక సుంకాలను మంత్రి తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ శక్తులు భారతదేశ వేగవంతమైన వృద్ధిని చూసి అసూయపడుతున్నాయని పేర్కొన్నారు. ట్రంప్ మీద సూటిగా చేసిన విమర్శలలో రాజ్ నాథ్ సింగ్.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు 'సబ్కే బాస్'(అందరికీ మేమే బాస్) అనే పదప్రయోగం చేశారు. అందరికీ మేమే బాస్ అనుకునే వాళ్లకి భారత వృద్ధి నచ్చలేదన్నారు. తన సందేశాన్ని అత్యంత దృఢంగా, పూర్తి స్పష్టంగా చెప్పేశారు రాజ్ నాథ్ సింగ్. భారతదేశం సూపర్ పవర్ గా మారకుండా ఎవరూ ఆపలేరని తేల్చి చెప్పారు. 'కొంతమంది భారతదేశం పురోగతిని అంగీకరించలేకపోతున్నారు. వారు దానిని పాజిటివ్‌గా తీసుకోవడం లేదు. భారతదేశం ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోంది? అని మదనపడుతున్నారు. ' మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసినప్పుడు వాటిని మరింత ఖరీదైనదిగా చేయడానికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఆయన అన్నారు. భారతదేశంలో తయారు చేసిన ఉత్పత్తులను ఖరీదైనవిగా చేయడం ద్వారా, ఇతర దేశాలు వాటిని దూరం చేసే ప్రయత్నంగా అమెరికా ట్రేడ్ టారిఫ్స్ ను అభివర్ణించారు మంత్రి రాజ్ నాథ్. కానీ భారతదేశం అభివృద్ధి చెందుతున్న వేగం చూస్తే, ఏ ప్రపంచ శక్తి కూడా మనం సూపర్ పవర్ గా మారకుండా ఆపలేవు. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు అమెరికా, భారతదేశంపై 50% సుంకాలు, జరిమానాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ చర్యను భారత ప్రభుత్వం 'అన్యాయం.. అసమంజసం' అని వ్యాఖ్యానించింది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ ఉదయం మధ్యప్రదేశ్ లోని రైసెన్ జిల్లాలో ఉమారియా గ్రామంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (%దీజుమీా%) 'బ్రహ్మ' రైల్ హబ్ ఫర్ మాన్యుఫ్యాక్చరింగ్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ఆపరేషన్ సిందూర్, 'ఆత్మనిర్భర' లేదా స్వావలంబనగా మారడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కూడా మంత్రి ప్రస్తావించారు.

# చిన్న పట్టణాలకూ ఐటీ...

**కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్**

**ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన**

**చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన**

**కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం**

**స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం**

**హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి**

చిన్న పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరించే విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన కృషిని కొనసాగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు. ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ, "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టైర్-2 నగరాలకు ఐటీని తీసుకెళ్లడం మా ప్రాధాన్యతగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటతో పాటు ఆదిలాబాద్‌లోనూ ఐటీ హబ్‌లను ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలకు ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించడం, స్టార్టప్ వాతావరణాన్ని ప్రోత్సహించడం, టాస్క్ కేంద్రాల ద్వారా నైపుణ్యాభివృద్ధి అందించడం తమ లక్ష్యమని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసింది. నిర్మాణ వ్యయం రూ. 58 కోట్లకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేసి పనులను కొనసాగిస్తోంది. ఈ టవర్ పూర్తయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. సుమారు 68,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ జీ4 భవనంలో 635 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుంటుంది. మూడు షిఫ్టుల్లో కలిపి దాదాపు 1,900 మందికి ఉపాధి లభించనుంది. టైర్-2 నగరాల్లోని ఐటీ టవర్లలో పూర్తిస్థా యిలో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించేలా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంపెనీలను ఆకర్షించేందుకు మెరుగైన రోడ్లు, 24 గంటల విద్యుత్, ఫైబర్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐటీ అభివృద్ధిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# పుతిన్ మైండ్‌గేమ్.. అమెరికా గూఢచార సంస్థకు ఇరకాటం!

**అమెరికాకు షాకిచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్**

**సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడికి 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకం**

**రష్యా తరఫున ఉక్రెయిన్ యుద్ధంలో మరణించాడని ప్రకటన**

**ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్‌కు పతకాన్ని అందజేత**

**ఇది పుతిన్ మైండ్‌గేమ్ అని భావిస్తున్న విశ్లేషకులు**

**యువకుడికి మానసిక సమస్యలున్నాయని తెలిపిన సీఐఏ**

అంతర్జాతీయ రాజకీయాల్లో తనదైన శైలితో ప్రత్యర్థులకు చుక్కలు చూపే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, తాజాగా అమెరికాను ఇరుకునపెట్టేలా సంచలన ఎత్తుగడ వేశారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్‌నే లక్ష్యంగా చేసుకుని ఆయన ఆడిన మైండ్‌గేమ్‌తో వాషింగ్టన్ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరఫున ప్రత్యేక దూతగా క్రెమ్లిన్‌కు వచ్చిన స్టీవ్ విట్కాఫ్‌తో సమావేశమైన పుతిన్, ఓ అనూహ్య బహుమతిని ఆయన చేతికి అందించి కలకలం రేపారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ జూలియన్ గల్లినా కుమారుడైన మైఖెల్ గ్లోస్‌కు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకాన్ని బహూకరిస్తున్నట్లు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతూ మైఖెల్ వీరమరణం పొందాడని, ఆయన ధైర్యసాహసాలకు గుర్తుగా ఈ పతకాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఈ పతకాన్ని జూలియన్‌కు చేరవేయాలని విట్కాఫ్‌ను పుతిన్ కోరారు. ఈ చర్యతో అమెరికా గూఢచార వర్గాల్లోనే అనుమానాలు రేకెత్తించాలని, అమెరికాను ఆత్మరక్షణలోకి నెట్టాలని పుతిన్ ప్రయత్నించినట్లు స్పష్టమవుతోంది. ఈ సంఘటన వెనుక పుతిన్ ఉద్దేశం అమెరికా సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడు రష్యా పక్షాన యుద్ధంలో పాల్గొన్నాడనే ప్రశ్నలను లేవనెత్తడమేనని నిపుణులు అనుమానిస్తున్నారుమైఖెల్ గ్లోస్ గతంలో సోషల్ మీడియాలో రష్యాకు మద్దతుగా పోస్టులు పెట్టాడని, మాస్కోలో ఉన్న చిత్రాలు కూడా బయటకు వచ్చాయని సమా చారం. అతడు 2024 ఏప్రిల్‌లో తూర్పు ఐరోపాలో మరణించినట్లు వార్తలొచ్చాయి. మైఖెల్ మృతదేహం అమెరికాకు చేరిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో సీఐఏ ఓ ప్రకటన విడుదల చేసింది. మైఖెల్ మరణానికి, జాతీయ భద్రతకు ఎలాంటి సంబంధం లేదని, అతడు కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడని ఆ ప్రకటనలో పేర్కొంది. పుతిన్ ఇచ్చిన పతకాన్ని విట్కాఫ్ స్వీకరించారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ ఘటనపై అటు రష్యా గానీ, ఇటు అమెరికా, సీఐఏ లేదా విట్కాఫ్ వర్గాలు గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. కేవలం అమెరికాను రెచ్చగొట్టేందుకే పుతిన్ ఈ చర్యకు పాల్పడ్డారని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం

**హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం**

**ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన**

**అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన**

**స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి**

**సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ యంత్రాంగం సూచన**

**హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి**

భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# జపాన్‌లో లాగే నాకూ రిటైర్మెంట్ ఉండదు: మల్లారెడ్డి

**రాజకీయాల నుంచి వైదొలగుతున్నానన్న వార్తలను ఖండించిన మల్లారెడ్డి**

**తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని, పార్టీ మారేది లేదని వెల్లడి**

**బీజేపీ, టీడీపీలో చేరుతున్నట్టు వస్తున్న ప్రచారంలో నిజం లేదన్న మాజీ మంత్రి**

**దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు విస్తరిస్తానన్న వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని వివరణ**

**హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి**

తన రాజకీయ భవిష్యత్తుపై కొనసాగుతున్న ఊహాగానాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ఒక్క ప్రకటనతో తెరదించారు. రాజకీయాల నుంచి తాను తప్పుకోవడం లేదని, చివరి వరకు క్రియాశీల రాజకీయాల్లోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. "జపాన్‌లో ప్రజలకు ఏ విధంగా అయితే రిటైర్మెంట్ ఉండదో, నాకు కూడా రాజకీయాల్లో రిటైర్మెంట్ లేదు" అంటూ ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తనకు ఇప్పుడు 73 ఏళ్లని, ఇంక రాజకీయమే వద్దనుకుంటున్నానని మల్లారెడ్డి నిన్న వ్యాఖ్యానించాడం చర్చనీయాంశంగా మారింది. మున్ముందు పూర్తిస్థాయిలో తన విద్యా సంస్థల విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తానని అన్నారు. అయితే ఇవాళ ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఎప్పుడూ చెప్పలేదని ఆయన తెలిపారు. "నేను నా విద్యాసంస్థలను దేశవ్యాప్తంగా విస్తరిస్తానని చెప్పాను. అంతేకానీ, రాజకీయాలను వదిలేస్తానని అనలేదు. నా మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు" అని ఆయన వివరించారు. తన వ్యాపార ప్రణాళికలను రాజకీయాలకు ముడిపెట్టవద్దని ఆయన సూచించారు. అదే సమయంలో, పార్టీ మార్పుపై వస్తున్న వదంతులను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. తాను బీజేపీ లేదా టీడీపీలోకి వెళ్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చిచెప్పారు. "నేను బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు. ఇదే పార్టీలో కొనసాగుతాను" అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రకటనతో తన రాజకీయ ప్రస్థానంపై నెలకొన్న అన్ని అనుమానాలకు మల్లారెడ్డి ముగింపు పలికినట్లయింది.

# బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**కాషాయ దళంలో చేరిన గువ్వల బాలరాజు**

**హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర చీఫ్**

**గువ్వలతో పాటు మరికొందరు నియోజకవర్గ నేతలు కూడా బీజేపీలో చేరిక**

**బీఆర్ఎస్‌లో సరైన గుర్తింపు లేదనే అసంతృప్తితో ఉన్న గువ్వల**

**ఆయన చేరికతో తమ పార్టీ మరింత బలపడుతుందన్న బీజేపీ నేతలు**

**కొద్దిరోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఊహాగానాలకు ముగింపు**

**హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. ఆదివారం నాడు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బాలరాజుకు కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గువ్వలతో పాటు ఆయన అనుచరులు, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కూడా బీజేపీ సభ్యత్వం స్వీకరించారు. కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి గువ్వల బాలరాజు ఏ పార్టీలో చేరతారనే దానిపై తీవ్రమైన చర్చ నడిచింది. గతంలో తనపై దాడి జరిగినప్పుడు పార్టీ నాయకత్వం అండగా నిలవలేదని, తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీని వీడగా, తాజాగా బీజేపీలో చేరడంతో ఊహాగానాలకు తెరపడింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి గువ్వల బాలరాజు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు ఇతర సీనియర్ నాయకులు పాల్గొని గువ్వల బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్ కు అత్యంత ప్రాధాన్యత!

**హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి**

ప్రతిష్టాత్మక ఆంధ్ర ప్రీమియర్ లీగ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. ఇది నాలుగో సీజన్ కావడం విశేషం. భాతర క్రికెటర్లు నితీశ్ కుమార్ రెడ్డి, హనుమ విహారి, కేఎస్ భరత్, ఐపీఎల్ స్టార్ షేక్ రషీద్ వంటి ఆటగాళ్లు పాల్గొంటుండటంతో ఈసారి లీగ్ పై అందరి ఫోకస్ నెలకొంది. డిఫెండింగ్ చాంపియన్ గా వైజాగ్ వారియర్స్ డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. గతేడాది జరిగిన ఫైనల్లో ఉత్తరాంధ్ర లయన్స్ పై 87 పరుగులతో విజయం సాధించి, వారియర్స్ కప్పును ఎగురేసుకుపోయింది. ఈసారి లీగ్ లో చాలా మార్పులు జరిగాయి. మొత్తం ఏడు జట్లు ఈ టోర్నీలో తమ లక్కును పరీక్షించుకుంటున్నాయి. అవి, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, తుంగభద్ర వారియర్స్, విజయవాడ సన్ షైనర్స్, కాకినాడ కింగ్స్, భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్, సింహాంద్రి వైజాగ్ లయన్స్. ఈ టోర్నీలో మొత్తం 25 మ్యాచులు జరగనున్నాయి. ఒక్కో జట్టు మరో టీమ్ తో ఏడేసి మ్యాచ్ లు ఆడనుంది. ఆగస్టు 8 నుంచి 25 వరకు మొత్తం 17 రోజుల పాటు ఈ టోర్నీ జరుగుతుంది. 21 నుంచి ప్లే ఆఫ్స్ జరుగుతుండగా, 25న మెగా ఫైనల్ జరుగుతుంది. మ్యాచ్ లన్నీ విశాఖపట్నంలోని డా. వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తారు. టోర్నీ తొలి పోరు కాకినాడ కింగ్స్, అమరావతి రాయల్స్ మధ్య ప్రారంభమైంది. భీమవరం బుల్స్ జట్టుకు నితీశ్ నాయకత్వం వహిస్తున్నాడు. అయితే మోకాలి గాయం కారణంగా తను ఈ టోర్నీలో ఆడేది అనుమానంగా మారింది. తొలి మ్యాచ్ సా.7.30 నుంచి ప్రారంభం కానుండగా, మిగతా సాయింత్రం మ్యాచ్ లన్నీ సా.6.30కే మొదలవుతాయి. మధ్యాహ్నం మ్యాచ్ లు మాత్రం మ.1 .30 గంటలకు ప్రారంభమవుతాయి. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నాలుగో ఎడిషన్ అటు టీవీల్లోనూ, ఇటు డిజిటల్ గానూ చూసే చాన్స్ ఉంది. టీవీల్లో సోనీ స్పోర్ట్స్ 5 ఎస్డీ, హెచ్డీ, సోనీ స్పోర్ట్స్ 4 చానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఇక డిజిటల్ గా ఫ్యాన్ కోడ్ యాప్ తోపాటు వెబ్ సైట్ లోనూ ఈ టోర్నీని చూడవచ్చు. తమ తమ వీలుని బట్టి, క్రికెట్ ప్రేమికులు ఈ టోర్నీని వీక్షించ వచ్చని నిర్వాహకులు తెలిపారు. ఏదేమైనా తెలుగు ప్లేయర్లతో నిర్వహించే ఈ టోర్నీ ద్వారా మరింత మంది లోకల్ ప్లేయర్లు వెలుగులోకి రావాలని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ఇప్పటిదాక మూడు ఎడిషన్లను ఆదరించినట్లుగానే ఈ ఎడిషన్ ను ఆదరించాలని నిర్వాహకులు కోరుకుంటున్నారు. టీ 20 ఫార్మాట్ లో జరిగే ఈ టోర్నీ ద్వారా ధనాధన్ ఆటతీరు ప్రదర్శించే యువ ప్లేయర్లు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలి.

**చెట్లను, అడవులను రక్షించాలి.**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం ) ఆగస్టు 10 :**

విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలని, విద్యార్థులకు విద్య అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపవచ్చని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం తాడ్వాయి మండలం మండల తోగు లో నూతనంగా నిర్మించిన పాఠశాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి



లతో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గుత్తికోయ గూడాలలో చిన్నారులకు విద్య అందించాలని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తుందని,ఈ ప్రాంతం అభయ అరణ్యం లో ఉండడం ద్వారా అనుమతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఈ తరుణంలోనే ఈ ప్రాంతంలోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో పీపుల్ హెల్పింగ్ సెంటర్ ఎన్ జి ఓ సంతోష్ 2020 కరోనా నుంచి ఈ ప్రాంతంలో మాతో కలిసి తమ సేవలను అందిస్తున్నాడని,చక్రవర్తి హాస్పిటల్



యాజమాన్యం గతం సంవత్సరం లో తక్కలపాడు లో స్కూల్ నిర్మించారని, ఈ రోజు ఇక్కడ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, సహకరించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. విద్య అందరి ప్రాథమిక హక్కు అని, గిరిజన ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పిస్తూ, విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవిందర్, చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరుణ్ రెడ్డి, మండల అధికారులు, ఎన్ జి ఓ సంతోష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ ఎత్తిపోతలను ఆపండి

**రోజుకు 11 టిఎంసిలు తరలిస్తే నల్లగొండ ఖమ్మం జిల్లాల రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు 25 రోజుల్లో ఖాళీ అవుతుంది**

**గిరిజనులపై ఏమాత్రం ప్రేమ ఉన్న పోలవరం ఎత్తు తగ్గించండి, ముంపు నుంచి రెండు లక్షల ఎకరాలను కాపాడండి**

**బనకచర్లను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోము**

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు 9 చోట్ల**









## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా సెల్యూట్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: శ్రీశైలం ఎగువ భాగాన రోజుకు 11 టిఎంసిలు తరలిస్తున్న పోతిరెడ్డిపాడు ఎత్తిపోతలను వెంటనే నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును కోరుతున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వాకిటి శ్రీహరి తో కలిసి మధిర మండలం వంగవీటిలో 600 కోట్లతో నిర్మించబోతున్న జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవ ద్వారా రోజుకు ఒక టీఎంసీ విడుదల చేస్తేనే ఇన్ని లక్షల ఎకరాలు సాగు అవుతుంది, పోతిరెడ్డిపాడు ద్వారా రోజుకు 11 టీఎంసీలు తరలించకపోతే ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల రైతంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా రోజుకు 11 టిఎంసిలు తరలించడంతో శ్రీశైలం ప్రాజెక్టు కేవలం 25 రోజుల్లో ఖాళీ అవుతుందన్నారు. బనకచర్ల అడ్డుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఒకవైపు కేంద్రంతో మరోవైపు న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్నందుకు రాష్ట్ర ప్రజల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. సీఎం, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిటారుగా నిలబడడంతోనే బనకచర్ల, శ్రీశైలం లిఫ్ట్ ఆగిపోయాయి అన్నారు. ఎడమ కాలువ రైతుల పక్షాన వారిద్దరికీ ధన్యవాదాలు అని డిప్యూటీ సీఎం తెలిపారు. నీటి పోరాటంలో సీఎం రేవంత్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి నిలబడి కలబడతాం అన్నారు. భద్రాచలం డివిజన్లోని గిరిజనులు నివసించే ఏడు మండలాలను పక్కకు పెట్టాలని నాడు సోనియాగాంధీకి విజ్ఞప్తి చేయగా చట్టంలోంచి ఆ ఏడు మండలాలను మినహాయించారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ కలిసి దొంగ చాటుగా ఆర్డినెన్స్ తెచ్చాయి అన్నారు. ఆర్డినెన్స్ ఇవ్వడం ద్వారా గిరిజనులకు సంబంధించిన రెండు లక్షల ఎకరాలు పోలవరానికి ధారాధత్తం చేశారని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గిరిజనులపై ఏమాత్రం ప్రేమ ఉన్న ఏపీ సీఎం పోలవరం ఎత్తు తగ్గించి రెండు లక్షల ఎకరాలను కాపాడాలి అని డిప్యూటీ డిమాండ్ చేశారు. గోదావరి ఎగువగ భాగాన మా ప్రాజెక్టులు పూర్తి అయిన తర్వాత, నికర జలాలు, వరద జలాల వాటా తేలిన తర్వాతే బనకచర్ల ప్రస్తావన తీసుకురావాలని డిప్యూటీ సీఎం అన్నారు. 2018 ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో మధిర నుంచి తాను, భద్రాచలం నుంచి పొడేం వీరయ్య ఇద్దరమే గెలిచామని ఆ సమయంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారే ఒక ఎమ్మెల్యేగా భావించి కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు, మొన్నటి సాధారణ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు గాను 9 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా సెల్యూట్ అని డిప్యూటీ సీఎం అన్నారు. జవహర్ జాలిముడి ఎత్తిపోతల పథకం కోసం పది సంవత్సరాలపాటు ప్రతి సందర్భంలో అసెంబ్లీలో ప్రస్తావించిన ఈ ప్రాంత ప్రజల గుండె చప్పుడును టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు అన్నారు. మధిర నియోజకవర్గంలో అయకట్టు చివరి ప్రాంత రైతుల బాధలు భావోద్రేకంతో కూడినవని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర నియోజకవర్గంలోని 30 గ్రామాలకు సాగునీరు రావాలంటే మూడవ జోన్ లోని ఆంధ్ర ప్రాంతానికి వెళ్లి తిరిగి రావాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. ఆంధ్ర ప్రాంతానికి వెళ్లిన సాగునీరు తిరిగి మధుర నియోజకవర్గానికి రావాలంటే సాధ్యమయ్యే పరిస్థితి ఉండేది కాదు అన్నారు. సాగర్ మూడో జోన్ లోని మధిర నియోజకవర్గం గ్రామాలను సాగర్ రెండవ పరిధిలోకి తీసుకువచ్చేందుకు సీఎం గా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు తాను ప్రయత్నించానని డిప్యూటీ సీఎం వివరించారు. సర్వే, నిధుల మంజూరు అన్ని పనులు చివరి దశకు చేరిన ఆనాడు తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఆ పని అపరిస్కృతంగానే ఉండిపోయింది అన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ 10 సంవత్సరాలు ఈ సమస్యను ఎన్నిసార్లు లేవు నెత్తిన పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుదీర్ఘకాలం పిసిసి అధ్యక్షుడిగా పని చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సాగర్ ఎడమ కాలువ పరిధిలో జరుగుతున్న అన్యాయంపై ఆనాడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ విషయాలన్నీ గమనంలో పెట్టుకున్న ఉత్తంకుమార్ రెడ్డి మధిర నియోజకవర్గం లోని గ్రామాలను రెండవ జోన్ లోకి మార్చడం, ఈ ప్రాంత ప్రజల సాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు 600 కోట్లతో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే జవహర్ ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వడం పట్ల డిప్యూటీ సీఎం అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. మధిర నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉండగా ప్రతి రెండు మండలాల మధ్యన ఒక ఏరు పారుతుండడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆ నీటి వనరులను వినియోగించుకొని కట్టలేరు, జాలిమూడి ప్రాజెక్టులు నిర్మించుకున్నాం, ఈరోజు జవహర్ ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. మహానుభావుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించక ముందు ఖమ్మం జిల్లాలో జొన్నలు, కందులు, బుడం దోసకాయ పండించేవారు, ఇప్పుడు ఎడమ కాలువకు సాగర్ నీళ్లు రాకపోతే ఖమ్మం జిల్లాలోని పాలేరు నుంచి సత్తుపల్లి వరకు రైతులు తిరిగి జొన్నలు, కందులు పండించాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విశ్వగురూ.. వింటున్నారా?

పహల్గాంలో చిందిన రక్తం ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వ పటిమ మీద అనేక ప్రశ్నలకు అంకురమైంది. 11 ఏండ్లుగా కప్పుకొన్న ముసుగు తొలగిపోయింది. సంఘ్ పరివార్ వీరభక్తులు సైతం పెదవి విరుస్తూ, నిట్టూర్పు విడుస్తున్నారు. పార్లమెంటు సాక్షిగా విపక్షాలు సంధించిన ప్రశ్నలు, మోదీ ఇజం వెనుకున్న అసలు నిజాన్ని వెలికితీస్తున్నాయనే చెప్పాలి. దశాబ్దకాలం తర్వాత మొదటిసారి భారతీయ సమాజంలో, సామాజిక మాధ్యమాల్లో మోదీని కీర్తించేవారి సంఖ్య కన్నా ప్రశ్నించేవారి సంఖ్య పెరిగిపోయింది. బాలాకోట్ దాడుల తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ అన్నారు. ఉరి సర్జికల్ స్ట్రైక్స్ అన్నారు. పుల్వామాకు ప్రతీకార దాడి అన్నారు. ఉగ్రవాదుల పీచమణిచామన్నారు. పాకిస్థాన్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాలను భస్మీపటలం చేశామన్నారు. అయినా పహల్గాం మారణకాండ ఆగలేదు. ఉగ్రవాదులు ఆయుధాలతో దర్జాగా వచ్చారు. భారతీయులను చంపి దర్జాగా వెళ్లిపోయారు. సర్జికల్‌స్ట్రైక్ స్థానంలో ఆపరేషన్ సిందూర్ వచ్చి చేరింది. పేరు మారిందే తప్ప, పాలకుల తీరు మాత్రం మారలేదు. మారణకాండకు నైతిక బాధ్యత వహించే దమ్ములేదు, మారణకాండలను నిరోధించే ఇంటెలిజెన్స్ లేదు. అయినాసరే తమది దమ్మున్న ప్రభుత్వమని రొమ్ము విరుచుకుని తిరుగుతారు. ఇది నా మాట కాదు, పహల్గాంలో చిందిన అమాయకుల రక్తాన్ని చూసిన సగటు భారతీయుడి మాట. పార్లమెంటు సాక్షిగా జవాబు దొరకని ఎన్నో ప్రశ్నలను చర్చించుకోవలసిన సమయమిది. విశ్వగురూ.. వింటున్నారా! చరిత్ర లోతుల్లోకి వెళ్లి నెహ్రూ, ఇందిరా వైఫల్యాలను ప్రశ్నించడం మినహాయించి వర్తమానంలో మీ పాలనలో జరిగిన, జరుగుతున్న వైఫల్యాలకు ఒక్కసారైనా నైతికబాధ్యత వహించారా! కాందహార్ నుంచి పహల్గాం వరకూ చెప్పుకొంటూపోతే అంతులేని వైఫల్యాలు. గల్వాన్, బాలాకోట్, పఠాన్‌కోట్, ఢిల్లీ, అనంతనాగ్, పార్లమెంటుపై దాడి, చివరికి పహల్గాం ఒకటా, రెండా. ఏండ్లు గడుస్తున్నా మణిపూర్ మంటలు ఆరడమే లేదు. స్వీయ ప్రచారంలో ముందుంటారు, విజయాలన్నీ మీ ఖాతాలో వేసుకుంటారు, వైఫల్యాలకు మాత్రం బాధ్యత తీసుకోరు. మీది రాజకీయమా.. పలాయనవాదమా? నిజంగా పాకిస్థాన్ శరణువేడితే, మెడలు వంచాలి, కండిషన్లు పెట్టాలి. కానీ, పాకిస్థాన్‌ను ఎండగడుతూ ప్రపంచ యాత్రలు చేయడమెందుకు? పోనీ ఇంతా కష్టపడి ప్రపంచయాత్రలు చేసొస్తే ఒక్కటంటే ఒక్క దేశం కూడా పాకిస్థాన్‌ను బహిరంగంగా ఖండించిన పాపానపోలేదు. జీ8 దేశాలు, కామన్వెల్త్ దేశాలు, నేపాల్, భూటాన్ లాంటి అతిచిన్న దేశాలు సైతం మౌనంగా ఉండిపోయాయి. ఇదేనా విశ్వగురు దౌత్య నీతి? వందల కోట్ల రూపాయల ప్రపంచ యాత్రలు ఉత్త విహార యాత్రలేనా?



ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఊతమిస్తుందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్పించి ఆ దేశాన్ని ఉగ్రదేశంగా ప్రపంచం ముందు నిలబెట్టింది లేదు. పాకిస్థాన్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు ప్రవేశపెట్టింది లేదు. ప్రపంచ బ్యాంకు పాకిస్థాన్‌కు ఉదారంగా రుణాలిస్తుంటే చోద్యం చూడటం మినహా చేసిందేమున్నది? శరణుజొచ్చిన పాకిస్థాన్ నుంచి పీవోకేను డిమాండ్ చేయకుండా ఏకపక్షంగా కాల్పుల విరమణ ఎందుకు ప్రకటించారో మోదీ–షా ద్వయం సమాధానం చెప్పాలి? యుద్ధంలో నిర్ణయాలను తీసుకునే సంపూర్ణ స్వేచ్ఛను భారత సైన్యానికి ఇచ్చామని ఘనంగా ప్రకటించిన మోదీ.. కాల్పుల విరమణ నిర్ణయం సైన్యం సమ్మతితోనే తీసుకున్నారా? ప్రతిపక్షాలే కాదు, ఇవ్వాళ దేశమంతా ఇదే ప్రశ్నిస్తున్నది? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రమేయం లేకుండానే కాల్పుల విరమణ జరిగిందా? ఆయన అబద్ధాలు చెబుతున్నాడా? మరెందుకు విశ్వగురువు నోటి నుంచి ట్రంప్ ప్రేలాపనలను ఖండిస్తూ ఒక్క మాటైనా రావడం లేదు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం పాకిస్థాన్‌లోకి ప్రవేశించడం, ఆక్రమించడం కానేకాదని రక్షణ శాఖ మంత్రి చెప్పారు. పాక్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం లేదని ముందుగానే ఆ దేశానికి చెప్పామని విదేశాంగ శాఖ మంత్రి ప్రకటించారు. రాజకీయ నిర్ణయాల వల్లనే విమానాలను కోల్పోవాల్సి వచ్చిందని మిలిటరీ అధికారులు చెప్పుకొచ్చారు. ఇది నిజమైతే మొత్తం వ్యవహారంలో బలైంది ఎవరు? సామాన్యులు, సైనికులే కదా! సరిహద్దు వెంబడి పాకిస్థాన్ దుశ్చర్యలకు బలైన సామాన్యులకు, ఆపరేషన్ సిందూర్‌లో అసువులు బాసిన వీర జవాన్లకు జవాబుదారీ ఎవరు? పదకొండేండ్ల దృఢమైన నాయకత్వం నీడలో సేద తీరుతున్న దేశంలోకి 40 మంది జవాన్ల ఊపిరితీసిన 200 టన్నుల ఆర్డీఎక్స్ ఎలా వచ్చింది? పహల్గాంలోకి ఆయుధాలతో ముష్కరులు ఎలా రాగలిగారు? 26 మంది ఉసురుతీసి అంతే దర్జాగా ఎలా వెళ్లగలిగారు? మూడు నెలలపాటు దొరక్కుండా ఎలా తప్పించుకోగలిగారు? మీది వైఫల్యమని ప్రకటించుకునే దమ్ము ఎలాగూ లేదు. కనీసం ఇంటెలిజెన్స్ వైఫల్యాన్ని కూడా అంగీకరించరా? పహల్గాం దురాగతం వెనుక దాగిన మాస్టర్ మైండ్ 'పాక్ మిలిటరీ జనరల్' మునీర్‌తో ట్రంప్ విందు ఆరగిస్తుంటే విస్తుపోయి చూశారే తప్ప, కనీసం ప్రశ్నించలేదు. పైపెచ్చు నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్టు ట్రంప్‌ను పలకరించి వచ్చారు. బలమైన దేశం బలహీనమైన నాయకత్వం చేతిలో విలవిలలాడుతున్నది నిజం కాదా? కూలిపోయిన ఆర్థిక వ్యవస్థ అంటూ దూషించినా, 50%అదనపు సుంకాలతో శిక్షించినా ట్రంప్‌ను నిలదీయలేని నాయకత్వాన్ని ఏమని పిలవాలి విశ్వగురూజీ? నాటి ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతున్నారు సరే, మరి మీ 11 ఏండ్ల వైఫల్యాలకు బాధ్యులెవరు? పాకిస్థాన్‌ను ఆక్రమించడం, ఓడించడం మన లక్ష్యాలు కానప్పుడు ఆపరేషన్ సిందూర్ ఎందుకు చేపట్టినట్టు? పహల్గాం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికా? ప్రజల చీత్కారాల నుంచి తప్పించుకోవడానికా? యుద్ధం పేరుతో మీరు ఆడింది ఉత్త నాటకమేనా? మన దేశంలోకి చొచ్చుకొచ్చిన, అమాయక పర్యాటకులను క్రూరంగా చంపిన హంతకుల జాడైనా అడక్కుండా, పీవోకే గురించి మాటమాత్రమైనా చర్చించకుండా ఎందుకు అంతలా కరుణించారు? దాయాదుల మీద అంత దయ దేనికీ? మారణహోమాలు జరిగినంక ఘనంగా స్పందిస్తున్నారు.. అసలు ముందే పసిగట్టే బలమైన ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఎందుకు నిర్మించలేకపోతున్నారు? 'రా'కు మీరందించిన అదనపు బలం ఏమైనా ఉందని చెప్పగలరా? ఉండుంటే పుల్వామా దాడి జరిగేదా? మణిపూర్ రగిలేదా? పహల్గాం గుండె పగిలేదా? పహల్గాం నిందితుల్లో ఒక్కడిని కూడా పట్టుకోకుండానే, పాకిస్థాన్ ప్రపంచం ముందు చేతులు కట్టుకోకుండానే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని సంబురా లు చేసుకోవడం మీకు మాత్రమే చెల్లింది. ప్రశ్నిస్తే దేశద్రోహి అని ముద్రవేయడం, పాకిస్థాన్ తొత్తు అని వెక్కిరించడం, అంతా వారి వల్లనే అని తప్పించుకోవడం కాకుండా నిజమైన భారతీయ ఆత్మను ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైంది మోదీజీ. ఆసేతు హిమాచలం అసంతృప్తితో రగిలిపోతున్నది. విపక్షాల అనైక్యత కావచ్చు, సామాన్యుల గుండెల్లోని భయం కావచ్చు, మీ భక్తుల గుండెల్లో పేరుకుపోయిన భక్తిభావన కావచ్చు, ఇన్నాళ్లు తెరలుగా మీ వైఫల్యాలను దాచిపెడుతూ వచ్చాయి. ఇప్పుడా పరదాలు ఒక్కటొక్కటిగా తొలగిపోతున్నాయి. నివురుగప్పిన నిప్పు కార్చిచ్చులా రగిలిపోతున్నది.. తస్మాత్ జాగ్రత్త.

# జీవో 3ను పునరుద్ధరిస్తాం

## గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దు

## గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లు తెస్తాం

## ఏజెన్సీలో అభివృద్ధికి వేల కోట్ల నిధులు

## 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు

## పాడేరులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**అమరావతి,**

గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్‌ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టూరిజం హబ్స్‌గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. "అరకు కాఫీ అంటే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒక బ్రాండ్. నేను ప్రమోట్ చేసిన ఈ బ్రాండ్‌ను పారిస్ వంటి నగరాల్లో సైతం ప్రదర్శించాం. ప్రస్తుతం పాడేరు ఏజెన్సీ పరిధిలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతుండగా, దానిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు మరో లక్ష ఎకరాల్లో సాగును విస్తరించి గిరిజన రైతన్నలకు మరింత చేయూతనిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఒకప్పుడు ఏజెన్సీ ప్రాంతాలంటే గంజాయికి అడ్డా అనే చెడ్డపేరు ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాలు కలుషితమయ్యాయని, కానీ తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీల సంపూర్ణ అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబు ఉద్ఘాటించారు. గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగా రూ.482 కోట్ల వ్యయంతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఐదు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తున్నామని తెలిపారు. డోలీ మోతలు లేని సమాజం కోసం 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశామని, గర్భిణీలకు ప్రత్యేక పోషకాహార ప్యాకేజీలు అందిస్తున్నామని వివరించారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన కింద విశాఖ జిల్లా పరిధిలోని గిరిజనులకు 54 వేల ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని, అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్థానికంగా యువతకు ఉపాధి కల్పించేందుకు 1000 హోం స్టేల ఏర్పాటుకు ఆర్థికంగా అండగా నిలుస్తామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతో రవాణా కష్టాలు తీరుస్తామని, ఇప్పటికే రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉన్నామని, 'తల్లికి వందనం' పథకం ద్వారా 4.86 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. రద్దయిన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా స్థానిక గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. అంతకుముందు, వంజంగిలో మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న చంద్రబాబు, ఆలయ అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ నృత్యాలను తిలకించారు.

# అంతర్జాతీయ స్థాయికి అరకు కాఫీ..

## రబ్బరు, కాఫీ సాగు విస్తరణకు అడుగులు

## బ్రాండింగ్ బాధ్యతలు స్వీకరించిన టాటా

## గిరిజన అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు

## ఏజెన్సీలో ఓయో హోమ్‌స్టేల ఏర్పాటు

## ఐటీడీఏలతో బోర్డుల ఒప్పందం

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీకి మరింత బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడమే కాకుండా, ఆదివాసీల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మొత్తం 21 ఒప్పందాలు జరిగాయి. వీటిలో అత్యంత కీలకమైనది, ప్రముఖ కార్పొరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థతో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చేసుకున్న ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ఆర్గానిక్ అరకు కాఫీని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను టాటా స్వీకరించనుంది. ఇది అరకు కాఫీ ఖ్యాతిని కొత్త శిఖరాలకు చేర్చగలదని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు, కాఫీ సాగును ప్రోత్సహించేందుకు ఐటీసీ సంస్థ పాడేరు ఐటీడీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే 4,010 హెక్టార్లలో కాఫీ సాగు చేస్తున్న ఐటీసీ, అదనంగా మరో 1,600 హెక్టార్లలో సాగును విస్తరించనుంది. గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించి, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థలు ఓయో హోమ్స్, హోమీ హట్స్ ముందుకొచ్చాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో హోమ్‌స్టేల అభివృద్ధి, నిర్వహణ కోసం ఈ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. దీని ద్వారా పర్యాటకులకు మెరుగైన వసతి సౌకర్యాలు లభించడంతో పాటు గిరిజనులకు ఆర్థికంగా లబ్ధి చేకూరనుంది. ఏపీ గిరిజనోత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌కు పరిచయం చేసే లక్ష్యంతో అమెరికాకు చెందిన హాతీ సర్వీసెస్ ఎల్ఎల్‌సీ సంస్థతో జీసీసీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా అమెరికాలో జీసీసీ రిటైల్ కార్యకలాపాలు ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా గిరిజన ఉత్పత్తుల విక్రయానికి ట్రైఫెడ్‌తో కలిసి జీసీసీ రిటైల్ షోరూమ్‌లను ఏర్పాటు చేయనుంది. ఇవే కాకుండా రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర రబ్బరు బోర్డు, చింతపల్లిలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సబ్ కో సంస్థ, పసుపు ప్రాసెసింగ్ కోసం ఎక్విప్ సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాలన్నీ గిరిజనులకు జీవనోపాధి అవకాశాలు మెరుగుపరచడం, వారి ఉత్పత్తులకు సరైన ధర కల్పించడం, పర్యాటక రంగం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా జరిగాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## ఐపీఎల్ గడప తొక్కాలని ఏపీఎల్ ప్లేయర్లు తహతహ

తెలుగు గడ్డపై టీ20 ఫీవర్ ప్రారంభమైంది. ప్రతిష్టాత్మక ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నాలుగో ఎడిషన్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. అయితే ఈ సీజన్ పై క్రికెట్ ప్రేమికులే కాకుండా ఐపీఎల్ జట్ల స్కౌట్ల బాధ్యులు కూడా దృష్టి సారించారు. గత మూడు ఎడిషన్ల నుంచి బాగా ఆడిన కొంతమంది క్రికెటర్లు ఇప్పటికే ఐపీఎల్ కు ఎంపికయ్యారు. గతేడాది వేలంలో సత్యనారాయణ రాజును ముంబై ఇండియన్స్ కొనుగోలు చేయగా, పైలా అవినాశ్ ను పంజాబ్ కింగ్స్ దక్కించుకుంది. దీంతో ఈసారి సీజన్ లోనూ సత్తా చాటి, ఐపీఎల్ గడప తొక్కాలని ఏపీఎల్ ప్లేయర్లు తహతహ లాడుతున్నారు. ఈసారి ఐపీఎల్ స్కౌట్ల బృందాలు గమనించే వారిలో కింది ముగ్గురు పేసర్లు ఉంటారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. సత్తా చాటితే ఐపీఎల్ బెర్త్ దక్కించుకునే అవకాశముంది. భీమవరం బుల్స్ కు ప్రాతినిథ్యం వహించే హరి శంకర్ రెడ్డిపై చాలా ఎక్కువ ఫోకస్ ఉంది. రైట్ ఆర్మ్ పేసరైన ఈ ప్లేయర్ గత మూడు సీజన్ల నుంచి నిలకడగా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు 17 గేమ్ లు ఆడిన ఈ ప్లేయర్.. 25 వికెట్లను తన ఖాతాలో




వేసుకున్నాడు. అతని బౌలింగ్ స్ట్రైక్ రేట్ కేవలం 14.9 కావడం విశేషం. ఆరంభంలోనే వికెట్లు తీయగల సామర్థ్యం హరి సొంతం. యార్కర్లు, లెగ్ కట్టర్లు, బ్యాక్ ఆఫ్ హేండ్ బంతులతో బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలడు. గతంలో 2021లో సీఎస్కే బృందంలో తను ఉన్నా, అంతగా అవకాశం రాలేదు. అయితే ఈసారి సత్తా చాటి మరోసారి ఐపీఎల్ గడప తొక్కాలని భావిస్తున్నాడు. సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టు తరపున ప్రాతినిథ్యం వహించే యెద్దల రెడ్డి




ఆకట్టుకుంటున్నాడు. గతేడాది సీజన్ లో తను సూపర్ గా రాణించాడు. ఐదు గేమ్ ల్లోనే 9 వికెట్లు తీశాడు తన స్ట్రైక్ రేట్ 10.2 కావడం విశేషం. ఆట వివిధ దశల్లో భాగస్వామ్యాలు ఏర్పడకుండా, వికెట్లను తీయడం అతని ప్రతిభకు నిదర్శనం. 26 ఏళ్ల ఈ పేసర్.. ఈ సీజన్ లో సత్తా చాటి ఐపీఎల్ కాంట్రాక్టు గెలుచుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. అమరావతి రాయల్స్ తరపున ఆడుతున్న గవ్వల మల్లికార్జున గత సీజన్ లో తన స్పిన్ మంత్రంతో ఆకట్టుకున్నాడు. 21 ఏళ్ల ఈ స్పిన్నర్ గత సీజన్ లో 8 వికెట్లు తీశాడు. అది కూడా 6.5 ఎకానమీ రేటుతో కావడం విశేషం. మిడిలోవర్లలో తన బౌలింగ్ లో బ్యాటర్లను చికాకు పెడుతూ, భాగస్వామ్యాలను విడదీస్తాడు. ట్రెడిషనల్ స్పిన్నర్ అయిన మల్లికార్జున ఈ సీజన్ లో సత్తా చాటి ఐపీఎల్ గడప తొక్కాలని భావిస్తున్నాడు.

## భారత క్రికెటర్ల రక్షా బంధన్ సెలబ్రేషన్స్

దేశ వ్యాప్తంగా నేడు (ఆగస్టు 9న) సోదర సోదరీమణుల పండుగ రక్షాబంధన్ జరుపుకుంటున్నారు. భారత క్రికెటర్లు తమ సోదరీమణులతో కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. క్రికెటర్లు తమ రక్షాబంధన్ వేడుకల ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఫ్యాన్స్ తమ అభిమాన క్రికెటర్ల రాఖీ వేడుకల ఫొటోలు, వీడియో పోస్టులు లైక్స్, కామెంట్ చేస్తున్నారు. వీరేంద్ర సెహ్వాగ్, సురేష్ రైనా, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, రింకు సింగ్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్, రిషబ్ పంత్, రవి బిష్ణోయ్, అర్జున్ టెండూల్కర్ సహా చాలా మంది క్రికెటర్లు ఘనంగా జరుపుకున్నారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా అక్కాచెల్లెళ్లు తన సోదరుడికి రాఖీ కడుతారు. తన సోదరికి అన్ని విధాలా మద్దతు ఇస్తానని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తానని వాగ్దానం చేస్తాడు. అలాగే, సోదరుడు తన సోదరికి తమకు తోచిన బహుమతి ఇస్తాడు. తన సోదరుడు ఎన్నో విజయాలు సాధించాలని, అతడు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని సోదరి ఆకాంక్షిస్తుంది.



## గిల్ కొన్నిసార్లు అగ్రెసివ్ అయ్యాడు

### ఇంగ్లాండ్ సిరీస్?లో? గీత దాటాడు

### టీమ్ఇండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్




రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైరైన తర్వాత టీమ్ఇండియా మేనేజ్?మెంట్ 25ఏళ్ల యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్?కు కెప్టెన్సీ పగ్గాలు అందించింది. అతడి నాయకత్వంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన భారత్ అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది. ఐదు మ్యాచ్?ల టెస్టు సిరీస్?ను 2-2తో సమం చేసుకొని పర్యటనను ఘనంగా ముగించుకుంది. ఈ పర్యటనలో గిల్ బ్యాటింగ్?తోపాటు కెప్టెన్సీలోనూ ఆకట్టుకున్నాడు. సంప్రదాయ టెస్టు ఫార్మాట్?లో జట్టును అగ్రెసివ్?గా ముందుకు నడిపించాడు. పలుమార్లు తనను రెచ్చగొట్టిన ప్రత్యర్థులకు అదే రీతిలో జవాబిస్తూ, తాను ఏం తక్కువ కాదని గట్టి రిప్లై ఇచ్చాడు. అలాగే కీలక ఆటగాళ్లు గాయాల పాలైనా, అందుబాటులో ఉన్న ప్లేయర్లతో జట్టను సమర్థంగా నడింపిచి కెప్టెన్సీలోనూ మాజీల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సిరీస్?లో కామెంటేటర్?గా వ్యవహరించిన టీమ్ఇండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ కూడా శుభ్?మన్ కెప్టెన్సీని మెచ్చుకున్నాడు. కానీ, కొన్నిసార్లు గిల్ తన దూకుడుతో గీత దాటాడని అన్నాడు. “గిల్ కొన్నిసార్లు అగ్రెసివ్ అయ్యాడు. అప్పుడప్పుడు అతడు హద్దు మీరాడు కూడా. అయితే ఈ విధానాన్ని గిల్ కొంతవరకు మార్చుకుంటాడేమో. కానీ, పూర్తిగా మారడు. ముఖ్యంగా కెప్టెన్?గా గిల్ ఇంగ్లీష్ మీడియాను హ్యాడింల్ చేసిన విధానం అద్భుతం. చాలా బాగా మాట్లాడాడు” అని కార్తిక్ అన్నాడు.అలాగే ఈ సిరీస్?కు వచ్చేనాటికి గిల్ టెస్టు యావరేజ్ 30ల్లోనే ఉంది. దీంతో జట్టులో అతడి స్థానంపైనా విమర్శలు వచ్చాయి. కానీ ఇంగ్లాండ్ పర్యటన?లో శుభ్?మన్ గిల్? టాప్ స్కోరర్?గా నిలిచాడు. 10 ఇన్నింగ్స్?ల్లో 75.40 యావరేజ్?తో 754 పరుగులు చేసి ఔరా అనిపించాడు. అయితే ఈ పర్యటనకు అతడు బాగా ప్రిపేరయ్యే వచ్చాడని కార్తిక్ అన్నాడు. “ఈ సిరీస్ ప్రారంభం కాకముందు, ప్రెస్?మీట్?లో గిల్ చెప్పిన మాట గుర్తుందా? ఈ సిరీస్?లో ఇరుజట్లలో తానే టాప్ స్కోరర్?గా ఉండాలని ఆశించాడు. అంటే ఎంత కాన్ఫిడెంట్? ఉండాలి అలా చెప్పడానికి. అందుకే ఈ సిరీస్?కు అకడు ముందే బాగా ప్రిపేరై వచ్చాడు. తన బ్యాటింగ్ స్కిల్స్ మెరుగుపర్చుకున్నాడు. తనకు ఎదురుగా వచ్చే బంతికి ఎలా కౌంటర్ ఇవ్వాలో నేర్చుకున్నాడు” అని కార్తిక్ వ్యాఖ్యానించాడు. ఈ పర్యటనలో ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన టెస్టులో గిల్ రెండు ఇన్నింగ్స్?ల్లోనూ అత్యుత్తమంగా బ్యాటింగ్ చేశాడు. తొలి ఇన్నింగ్స్?లో ఏకంగా డబుల్ సెంచరీ (269 పరుగులు) భారీ ఇన్నింగ్స్?తో జట్టుకు మంచి స్కోర్ అందించాడు. అలాగే రెండో ఇన్నింగ్స్?లోనూ సెంచరీ (161 పరుగులు) చేసి రాణించాడు. ఈ మ్యాచ్?లో గిల్ ఇన్నింగ్స్?కు డీకే ఫిదా అయ్యాడట. పరుగులు చేయాలన్న ఆకలి, దృఢ సంకల్పం గిల్?లో ఉన్నట్లు దినేశ్?కు కనిపించాయట. కాగా, ఈ టెస్టులో భారత్ 336 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. 2025- 27 వరల్డ్?టెస్టు ఛాంపియన్?షిప్? పాయింట్ల పట్టికలో భారత్ ప్రస్తుతం 28 పాయింట్లు, 46.67 పాయింట్ పర్సెంటేజీతో మూడో స్థానంలో ఉంది. ప్రస్తుత సైకిల్?లో భారత్ ఇప్పటివరకు 5 మ్యాచ్?లు ఆడగా అందులో 2 విజయాలు, 2 ఓటములు ఉన్నాయి. మరో టెస్టు డ్రా చేసుకుంది. 100 శాతం పర్సెంటేజీతో ఆస్ట్రేలియా టాప్?లో ఉండగా, శ్రీలంక 66.66 పాయింట్ పర్సెంటేజీతో రెండో ప్లేస్?లో కొనసాగుతోంది.



## టీమ్ఇండియా కెప్టెన్ ఇప్పటికే ప్రాక్టీస్ షురూ

### ఆసియా కప్ కు సిద్ధమవుతోన్న టీమ్ఇండియా

2025 ఆసియా కప్ ఎడిషన్ సెప్టెంబర్? నెలలో ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9న ప్రారంభమై అదే నెల 28న ఫైనల్తో ముగుస్తుంది. ఈసారి భారత్ డిఫెండింగ్ ఛాంపియన్? హెూదాలో బరిలోకి దిగుతోంది. అలాగే ఈ ఏడాది కూడా టైటిల్ లక్ష్యంగా బరిలో దిగనుంది.ఈసారి ఆసియా కప్ ప్రత్యేకంగా అలరించడానికి సిద్ధమవుతోంది. గతంలో ఈ టోర్నమెంట్లో కేవలం 6 జట్లే ఉండగా, ఈసారి మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. భారత్?, పాకిస్థాన్?తోపాటు, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్, ఒమన్, యుఏఈ జట్లు పాల్గొంటున్నాయి. భారత్? టైటిల్ ఫేవరెట్?గా ఉంది. అందుకు తగ్గట్లే టీమ్ఇండియా కెప్టెన్ ఇప్పటికే ప్రాక్టీస్ షురూ చేసేశాడు.టీమ్ఇండియాకు గుడ్?న్యూస్. గాయం కారణంగా కొన్ని




రోజులు ఆటకు దూరంగా ఉంటూ వస్తున్న, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల విదేశాల్లో హెర్నియా సర్జరీ సక్సెస్?ఫుల్?గా చేయించుకున్నాడు. అయితే రికవరీకి టైమ్ పడుతుందని, దీంతో అతడు రానున్న ఆసియా కప్?లో ఆడడం కష్టమని వార్తలు వచ్చాయి. తానీ, సూర్య ఆల్రెడీ గాయం నుంచి రికవరీ అయినట్లు తెలుస్తోంది. అంతేకాదు తాజాగా సూర్య తాజాగా నెట్స్?లో ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టేశాడు. దీంతో అతడు అతను ఆసియా కప్లో ఆడటం ఖాయంగా కనిపిస్తుంది. దీనికి సంబంధించిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీమ్ఇండియాకు గుడ్ డేస్ అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.2026 టీ20 ప్రపంచ కప్ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్ను పొట్టి ఫార్మాట్లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్?లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు.ఐపీఎల్?లో ఇప్పటివరకు 166 మ్యాచ్లు ఆడిన సూర్య 35 సగటుతో 4311 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 29 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇందులో 168 సిక్సర్లు కొట్టాడు. సూర్యకుమార్ యాదవ్ ఫిబ్రవరిలో ఇంగ్లాండ్తో జరిగిన తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. దీని తర్వాత ఐపీఎల్లోనూ పాల్గొన్నాడు.ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్?లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్?తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్?కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో ఒమన్తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్ఇండియా.



# ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

### సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు

### రూ.80,000 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి

### సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ

హైదరాబాద్,

తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# ఇండియా ఎవరి ముందూ తలవంచదు

### కేంద్రమంత్రి పీయూశ్ గోయల్

న్యూఢిల్లీ,

సుంకాల పేరుతో లొంగదీసుకోవాలనుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం టారిఫ్స్ ట్రంప్ విధించగా, ఎవరి దగ్గర దిగుమతి చేసుకోవాలో అమెరికా నిర్దేశించలేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఇప్పుడు ఇండియా ఎవరి ముందు తలవంచదని తేల్చిచెప్పింది. ట్రంప్?కు మరోసారి పరోక్షంగా గట్టి సమాధానం పంపింది! ఈ మేరకు ఇటీవల జరిగిన బిజినెస్ టుడే ఇండియాఏ100 సమ్మిట్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్, ఇండియా ఎవరి ముందు తలవంచదని వ్యాఖ్యానించారు. ప్రపంచ వాణిజ్య సమూహాలతో భారత్ భవిష్యత్తు సంబంధాలు చాలా బలంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నాయని తెలిపారు. ఏటా ఆరున్నర శాతం వృద్ధి చెందుతుందని, మరింత వేగవంతంగా వృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.గత సంవత్సరం కంటే ఈ ఏడాది భారత్ ఎక్కువ ఎగుమతులు చేస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. వాణిజ్య అడ్డంకులను ఎదుర్కోవడానికి ఇప్పటికే చర్యలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నాలుగు దేశాల (యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్) కూటమితో జరిగిన చర్చలను గుర్తుచేసుకుంటూ, భారత్?ది నాలుగు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదేనని తెలిపారు. భారత్?లో యువ శక్తి ఉందని అన్నారు. %జుఖీూ% దేశాలు భారత్?లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి అంగీకరించాయని కేంద్రమంత్రి వెల్లడించారు. దీని ద్వారా 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం 50 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి %జుఖీూ% ఒప్పందం అమలులోకి రానుందని ప్రకటించారు. అక్కడ నుంచి నాలుగు దేశాల మధ్య వాణిజ్యం మరింత సులువుగా మారుతుందని తెలిపారు. దేశాల టారిఫ్స్, సాంక్షన్స్ కారణంగా వాణిజ్యంలో డీ గ్లోబలైజేషన్ అవుతోందని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ఇండియా ఎగుమతులు, దిగుమతులపై ఎవరూ ప్రభావం చూపలేరని తెలిపారు. భారత్ ఎవరి మందు తలవొంచదని స్పష్టం చేశారు. దేశ కరెన్సీ, విదేశీ మారక నిల్వలు, స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయని తెలిపారు. సవాళ్ల సమయాల్లో భారత్ ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి ఉన్నత నాయకుడి నేతృత్వంలోని దేశం నేడు బలంగా, గౌరవంగా ఉందని తెలిపారు.

# ట్యాపింగ్ చేయించలేదని ప్రమాణం చేస్తావా

హైదరాబాద్,

ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసులు ఇవ్వడంపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. నేను ఏం తప్పు చేప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా? ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయం కోర్టు ముందుంది. ఆయనకు నోటీసులిస్తావా? అసలు నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటారని అన్నారు. వాళ్లు తిట్టని తిట్లు లేవు. మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు... నోటీసులిస్తే.. ఏం చేయాలో తనకు తెలుసని బండి సంజయ్ అన్నారు.ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర?త్వం లేదని విమర్శించారు. ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడినని గుర్తు చేశారు. ఏ గుడికి అంటే ఆ గుడికి నా కుటుంబంతో సహా వస్తా... నువ్వు కూడా నీ భార్యా, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వస్తావా? వచ్చి ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు? అని ప్రమాణం చేయిస్తావా?... నువ్వు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు నేను, నా కుటుంబ సభ్యులంతా ప్రమాణం చేస్తాం. నీకు ఆలయంపై నమ్మకం లేదంటే మసీదు, చర్చికైనా వెళదాం. ప్రమాణానికి సిద్ధమా? నా సవాల్ కు స్పందించాలని కోరుతున్నానన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్ఎస్ లో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు.ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ. ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించింది. ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం... ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హెూంశాఖ నిబంధనలకు విరుద్ధం. ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారని గుర్తు చేశారు. ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హెూంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్ గా నియమించారు. అట్లాగే జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతోసహా వెల్లడించారు. జడ్జిలకు నోటీసులిచ్చి పిలిచి స్టేట్ మెంట్ రికార్డ్ చేసే అధికారం సిట్ కు ఉందా? అది జరిగే పనికాదు.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

### రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం

### తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### జిల్లాల కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్ష

### ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశం



హైదరాబాద్,

సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్లకు భట్టి విక్రమార్క వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం. ఈ ఆగస్టు నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలోప్రభుత్వం ఉంది. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కనుక కలెక్టర్లు దీనిపై సత్వరం స్పందించి వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ సీఎండీలు, ని సంప్రదించాలని' కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# ఓట్ల చోరీ ఆరోపణలపై అఫిడవిట్ ఏది?

### లిఖితపూర్వక రాహుల్ ఎందుకు ఇవ్వలేదు

### ఎన్నికల సంఘంపై రాహుల్? కు నమ్మకంలేదు


### అలాంటప్పుడు పదవులకు రాజీనామా చేయండి

### బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా

న్యూఢిల్లీ,

ఓట్ల చోరీ ఆరోపణలపై లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లిఖితపూర్వక అఫిడవిట్?ను ఇవ్వనందుకు బీజేపీ తీవ్రంగా విమర్శించింది. ఎన్నికల సంఘంపై రాహుల్? గాంధీకి నమ్మకం లేకపోతే తన పదవికి రాజీనామా చేయాలని పేర్కొంది. కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఈసీపై నమ్మకం లేకుంటే తమ పదవులకు రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'రాహుల్ గాంధీ మీడియా ముందుకు వచ్చి నిరాధారమైన ఆరోపణలు చేస్తారు. కానీ రాజ్యాంగబద్ధమైన సంస్థ సాక్ష్యాలు, లిఖితపూర్వక ప్రకటన అడిగితే నిరాకరిస్తారు. అలాగే ఎన్నికల సంఘం నిజాయితీపై ఎలాంటి సందేహం లేదని, సంవత్సరాలుగా నిష్పక్షపాత సంస్థగా పేరు తెచ్చుకుందని సుప్రీం కోర్టు గమనించింది(గతంలోని సుప్రీం కోర్టు తీర్పులను ప్రకారం). రాహుల్ గాంధీ మీకు ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై నమ్మకం లేకపోతే ఒక పని చేయండి. ముందుగా మీరు లోక్?సభ సభ్యత్వానికి రాజీనీమా చేయండి. ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ కూడా రాజీనామా చేయండి. ఎందుకంటే మీరు ఎన్నికల సంఘంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు' అని భాటియా అన్నారు.రాహుల్ గాంధీ ఓటు ఛోరీ వాదనను అబద్ధమని భాటియా అభివర్ణించారు. అశాంతికర శక్తి రాహుల్ ఇప్పుడు విధ్వంసకుడుగా మారాడని అన్నారు. ఆయన రాజ్యాంగాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈసీ అధికారులను బెదిరించడం ద్వారా రాజ్యాంగ సంస్థలపై యుద్ధం మొదలుపెట్టారని భాటియా విమర్శించారు. ఇక కాంగ్రెస్ పాలిత కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా రాజీనామా చేయాలని గౌరవ్ భాటియా అన్నారు. ఎందుకంటే వారి పార్టీ ప్రధాన నాయకులకు ఎన్నికల సంఘంపై నమ్మకం లేదని అన్నారు. మీకు అనుకూలంగా ఉంటే ఆమోదిస్తారు, అసౌకర్యంగా ఉంటే తిరస్కరించి ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తారని ఆరోపించారు. అలాంటివి పనిచేయవని అని అన్నారు.బిహార్? ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ప్రతాప్?రావు జాదవ్ అన్నారు. సాంబా జిల్లాలో సిందూర్ మహా రక్తదాన్ అనే కార్యక్రమాన్ని జాదవ్ ప్రారంభించారు. అనంతరం మీడయాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'భారత్ ప్రజాస్వామ్య పాలనలో ఉందని, ఎన్నికల సంఘం దానికి ముఖ్యమైన స్తంభం. ఎవరైనా తమకు న్యాయం జరగడం లేదని భావిస్తే, వారు సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు. ఎన్నికలు సంఘం అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్?లో ప్రయాణం చేశానని చెబుతున్నారు. ఆయన స్వయంగా తనను తానే ఇబ్బందుల్లోకి నెట్టుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలిచినప్పుడు ఈసీ ప్రశంసించారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక ఆరోపణలు మొదలుపెట్టారు' అని జాధవ్ విమర్శించారు.





## నా తండ్రే నన్ను చిత్ర హింసలు పెట్టేవాడు.. కొట్టి గాయాలపై కారం పూసి..

గాయత్రీ గుప్తా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. సినిమాల కన్నా వివాదాలతో ఎక్కువగా వార్తలలో నిలుస్తుంటుంది. ఫిదా సినిమాలో సాయి పల్లవికి స్నేహితురాలిగా నటించి గుర్తింపు పొందారు.అయితే ఈ భామ ఇటీవలి కాలంలో పలు ఇంటర్వ్యూలలో షాకింగ్ కామెంట్స్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. తాజాగా ఆమె చేసిన ఓపెన్ కామెంట్స్ ఇండస్ట్రీని షేక్ చేస్తున్నాయి. తాజా ఇంటర్వ్యూలో గాయత్రీ గుప్తా మాట్లాడుతూ, సినీ ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ నిజంగానే ఉంది అని స్పష్టం చేశారు. "కొంతమంది నటీమణులు అవకాశాల కోసం కమిట్‌మెంట్లు ఇస్తున్నారు. వాళ్లకు అది సరైనదిగా అనిపించవచ్చు. అదే సమయంలో, అమ్మాయిలంతా మంచివాళ్లు కాదు, అబ్బాయిలంతా చెడ్డవాళ్లు కాదు," అని చెప్పింది.





## ఇన్‌స్టా ఆపేశానే.. ట్విట్టర్ మానేశానే

'క' సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న హీరో కిరణ్ అబ్బవరం తాజా సినిమా 'కె-ర్యాంప్'. యుక్తి తరేజా కథానాయిక. జైన్స్ నాని దర్శకుడు. రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మాతలు. అక్టోబర్ 18న దీపావళి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి 'ఓనమ్' లిరికల్ సాంగ్‌ని శనివారం మేకర్స్ విడుదల చేశారు.'ఇన్‌స్టా ఆపేశానే.. ట్విట్టర్ మానేశానే.. నీకే ట్యాగ్ అయ్యానే మలయాళీ పిల్లా..' అంటూ సాగే ఈ పాటను సురేంద్రకృష్ణ రాయగా, చేతన్ భరద్వాజ్ స్వరపరచి సాహితీ చాగంటితో కలిసి ఆలపించారు. మాస్ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా మంచి బీట్‌తో ఈ పాట రూపొందించామని, కేరళ ఓనమ్ పండుగ సందడంతా ఈ పాటలో కనిపిస్తుందని,కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా మాస్ స్టెప్పులు ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయని మేకర్స్ తెలిపారు. నరేష్, సాయికుమార్, వెన్నెల కిశోర్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న సెల్యులాయిడ్.



## యాక్షన్ నేపథ్యంలో ఫీనిక్స్

విజయ్ సేతుపతి కుమారుడు సూర్య సేతుపతి హీరోగా రూపొందుతున్న చిత్రం 'ఫీనిక్స్'. స్టంట్ కొరియోగ్రాఫర్ అనల్ అరసు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటైర్టైనర్‌కు రాజలక్ష్మి అరసు నిర్మాత. ధనుంజయన్ తెలుగులో విడుదల చేస్తున్నారు. త్వరలో సినిమా విడుదల కానుంది.ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ఇందులో యాక్షన్ సీన్స్ ఓ స్థాయిలో ఉంటాయని, అందుకే ఏడాదిన్నరపాటు శిక్షణ తీసుకొని నటించానని సూర్య సేతుపతి తెలిపారు. 'సూర్యకి గొప్ప భవిష్యత్ ఉంది. తప్పకుండా సినిమా అందరికీ నచ్చుతుంది.' అని దర్శకుడు అనల్ అరుసు తెలిపారు. ఇంకా కథానాయిక వర్ష, రైటర్ భష్యశ్రీ, నిర్మాతలు ధనుంజయన్, రాజ్యలక్ష్మి కూడా మాట్లాడారు.

## మహిళల గౌరవం పెంచే 'కానిస్టేబుల్ కనకం'



వర్ష బొల్లమ్మ టైటిల్ రోల్‌ని పోషిస్తున్న వెబ్ సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకుడు. కోవెలమూడి సత్యసాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మాతలు. ఆగస్ట్ 14 నుంచి ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇటీవల ట్రైలర్‌ను అగ్ర నటుడు చిరంజీవి విడుదల చేశారు.ఈ సందర్భంగా చిత్ర కథానాయిక వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ..ఈ సిరీస్‌లో కానిస్టేబుల్ కనకంగా సవాలుతో కూడిన పాత్రను పోషించానని, మహిళల గౌరవం పెంచేలా ఈ కథాంశం ఉంటుందని చెప్పింది. సందేశం, వినోదం కలబోసిన చక్కటి సిరీస్ ఇదని దర్శకుడు ప్రశాంత్‌కుమార్ పేర్కొన్నారు. తమ ఓటీటీ సంస్థలో వస్తున్న తొలి క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ ఇదని ఈటీవీ బిజినెస్ హెడ్ సాయికృష్ణ తెలిపారు.




## 'జిగ్రీస్' హంగామా

కృష్ణ బురుగుల, ధీరజ్ అథేర్య, మణి వక్కా, రామ్‌నితిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'జిగ్రీస్'. హరీష్ రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కృష్ణ వోడపల్లి నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్ర టీజర్‌ను అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా విడుదల చేశారు. ఫ్రెండ్షిప్, అడ్వెంచర్, కామెడీ నేపథ్యంలో టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.'కొంతమంది ఉంటారు శుద్ధపూసలు. ఫస్ట్ వద్దేవద్దు అని షో చేస్తారు. తర్వాత కూర్చున్నాక నాకంటే ఎక్కువ తాగుతారు' అనే డైలాగ్‌తో మొదలైన టీజర్ వినోదాత్మకంగా సాగింది. నేటి యువతకు బాగా కనెక్ట్ అయ్యే చిత్రమిదని, త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: కమ్రాన్, హరీష్‌రెడ్డి ఉప్పుల.

## శ్రావణ మాసం బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు....

గ్రామ మహిళ సోదరిమణులతో కలిసి బోనం ఎత్తిన ఎమ్మెల్యే



**అక్షర కలం/ ప్రతినిధి :**

ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామం లో ప్రతి ఎడాది నిర్వహించే శ్రావణ మాస బోనాల వేడుకలో భాగంగా,నేడు నిర్వహించిన బోనాల వేడుకలలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు హజరై దేవతా మూర్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి మహిళ సోదరిమణులతో కలిసి బోనం ఎత్తిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య గారు...వారి వెంట పాల్గొన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు గారు...ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ వైస్ ఎంపిపి మండల రాము,చెన్నూరి క్రిష్ణ,చెన్నూరి శ్రీను,కాకటి భార్గవ్,ఉప్పాల ఉపేందర్,నెల్లూరి వెంకటేశ్వర్లు,నాగటి అజయ్,గడదాసు వెంకన్న,చందా శ్రీను,కోడి మల్లయ్య,కటకం నాగేశ్వరావు,సప్పిడి ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

## సొంతింటి కలను నెరవేర్చుకోండి

**రాయల్ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ ఎండి బషీరుద్దీన్**



**నల్లగొండ, ఆగస్టు.10 అక్షర కలం ప్రతినిధి :**

కాలుష్యానికి దూరంగా ప్రశాంత వాతావరణంలో రాయల్ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని గిరిక బాయ్ గూడెం లో నూతనంగా నిర్మాణం అవుతున్న సాయి కృష్ణ హౌసింగ్ కాలనీలో నిరుపేద ప్రజలు సొంత ఇంటి కలలు నెరవేర్చుకోవాలని ఎండి మహమ్మద్ బషీరుద్దీన్ తెలిపారు. ఆదివారం ఆయన పూజలు చేసి సాయి కృష్ణ హౌసింగ్ కాలనీ బుకింగ్ ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణ రంగంలో అనుభవం కలిగి ఇప్పటికే నలగొండలోని సాగర్ రోడ్ భాగ్యనగర్ కాలనీ, ముషంపల్లి రోడ్డు ధాత్రి నగర్ కాలనీ, మేళ్ల దుప్పలపల్లి రోడ్డు శుభోదయ హౌసింగ్ కాలనీ పూర్తిచేసుకుని ఎందరికో సొంతింటి కలను సకారం జరిగిందని తెలిపారు. హౌసింగ్ కాలనీ ప్రారంభోత్సవ సందర్భంగా పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్లాట్లను బుక్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చిన్నాల జానయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాజలింగం, గుండబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిసి కోట పెంపునకు అడ్డుపడుతున్న మోడీ ప్రభుత్వం - టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్....

**అక్షర కలం /ప్రతినిధి :**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుటకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగినా ధర్నా లో టిపిసిసి కోఆర్డినేటర్ గా నియమితులైన బట్టు జగన్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించుట కొరకు అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ను రాష్ట్రపతి ఆమోదించకుండా మరియు మంత్రి మండలి తీసుకొచ్చిన ఆర్డినెన్సును గవర్నర్ ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం దారుణం అన్నారు తెలంగాణ బిసి ప్రజల శక్తిని, ఉద్యమ స్ఫూర్తిని ప్రధాని మోడీ తక్కువ అంచనా వేస్తె మా తడాఖా ఏంటో వచ్చే ఎన్నికలో మోడీని గద్దె దించి చూపుతాం అన్నారు. స్థానిక ఎన్నికల ఓట్ల కోసం మన వాడకు వచ్చే బిజెపి నేతలను బిసి సమాజం నిలదీయులన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిసి లకు 34 శాతం రిజర్వేషన్లను 22 శాతం కి తగ్గించి బిసిల రాజకీయ ఎదుగుదలను అడ్డుకుందన్నారు కావున బిసి ల రిజర్వేషన్లుకు అడ్డు పడుతున్న బి ఆర్ స్ మరియు బీజేపీ లకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించి బిసి ల సత్తా చూపాలని బిసిల కోసం పోరాడుతున్న కాంగ్రెస్ నీ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్త్యా రమేష్ నాయక్ మేకల బాలు యాదవ్ వెంకటేశ్వరరావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# ఎంపీ వద్దిరాజు సరూర్ నగర్ శ్రీ ఖిల్లా మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**అక్షర కలం/ ఖమ్మం బ్యూరో:**

బీసీలలో చైతన్యం బాగా పెరిగిందని తమ న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుతున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర ఆదివారం సరూర్ నగర్ (ఎన్టీఆర్ నగర్)శ్రీఖిల్లా మైసమ్మ తల్లిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ పుటం పురుషోత్తమ రావుతో కలసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎల్బీనగర్-దిల్ సుఖ్ నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యాన అమ్మ వారికి బోనాలు సమర్పించి పండుగ చేశారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం





రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై తన గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఎల్బీనగర్ -దిల్ సుఖ్ నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత పదేళ్లుగా మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి పండుగ చేస్తుండడం సంతోషదాయకం అన్నారు.రైతు బిడ్డలమైన మున్నూరుకాపులం పది మందికి అన్నం పెట్టి ఆకలి తీర్చేవాళ్లమని చెప్పారు.మనం మరింత సంఘటితమై ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామన్నారు.మైసమ్మ తల్లి కరుణాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు మనసారా ఆకాంక్షించారు. ఎంపీ రవిచంద్రను సర్ధార్ పుటం పురుషోత్తమ రావు,దేవస్థానం ఛైర్మన్ కుంచారపు సురేందర్,ఎల్బీనగర్-దిల్ సుఖ్ నగర్ సంఘం అధ్యక్షులు ఆనంతుల నవీన్, ప్రధాన కార్యదర్శి చక్రం నాగరాజు, కోశాధికారి అకినేపల్లి వేణు తదితరులు పూలమాల,శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలోసంఘం ముఖ్య నాయకులు పులిపాటి త్రివేది, తోట రాజు, ఎక్కా రమేష్ గోపాల బాలరాజు, పులిపాటి దామోదర్,మాలి కరుణాకర్, జన్నాయికోడే జగన్మోహన్, ఆరే క్రాంతి, అనికేత్, ఆంజనేయులు, ప్రవీణ్, సురేష్, చిరంజీవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై మైసమ్మ తల్లి జైజై మైసమ్మ తల్లి","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ వద్దిరాజు రవిచంద్ర న్న జిందాబాద్"అంటూ నినాదాలు చేశారు.

# దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా సాగునీరును అందిస్తాం

### ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన ప్రాజెక్టు.. దేవాదుల

### దేవాదుల ప్రాజెక్ట్ తో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలకు సాగునీరు అందిస్తాం

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం ) ఆగస్టు 10 :**

దేవాదుల ప్రాజెక్ట్ ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన ప్రాజెక్ట్ అని, ప్రాజెక్ట్ పరిధిలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాల



పరిధిలోని ఆయకట్టుకు సాగునీరును అందిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్ట్ ప్రాంగణంలో జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై దేవాదుల ప్రాజెక్ట్ అధికారులతో సమీక్షా




సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్17 నియోజకవర్గాల పరిధిలో ఆయకట్టుకు త్వరితగతిన పూర్తి చేయాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. 67 కోట్ల తో భూసేకరణ చేపట్టనున్నామని తెలిపారు. దశల వారిగా నిధులను విడుదల చేస్తామన్నారు. 71 మీటర్ల తో 17 నియోజకవర్గాలకు సాగునీరందిస్తామని అన్నారు. ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి, పెండింగ్ బిల్లులు కలిపి మొత్తం వంద కోట్ల రూపాయలు ఉన్నాయని,






విడతాలవారీగా విడుదల చేస్తామని, ఇందుకు సంభందించిన వివరాలను అధికారులు వెంటనే పంపాలని అధికారులను సూచించారు.రైతులకు ఇబ్బందులు రాకుండా ఏడాదిలో రెండు సీజన్లకు సాగు నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా అందించాలని.. అందుకు తగినవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా నిర్మాణం చేపట్టినా.. మరింత పెరిగి ప్రస్తుతం ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోందని, సాగు నీటి ఆయకట్టు ఇంకా పెరిగే అవకాశం ఉందనీ అన్నారు.ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి.. అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని..త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అలాగే పెరిగిన ఆయకట్టుకు కూడా నీరు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.గతంలో ఇక్కడ 38 టీఎంసీల స్వామర్థ్యం ఉండగా..

ఇప్పుడు 78 నుంచి 80 టీఎంసీల అవసరం అవుతుందని, ఇరిగేషన్ మంత్రి ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఛత్తిస్ గడ్ ప్రభుత్వ సాగునీటి పారుదల శాఖ మంత్రి కశ్యప్ తో చర్చలు జరుపుతున్నామని, ఛత్తీస్ గడ్ పరిధిలోని ముంపు ప్రాంతాలకు పరిహారం చెల్లించేందుకు మాట్లాడినట్లు పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ పరిధిలో ఇంకా భూసేకరణ పూర్తికాని చోట్లా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని సాగునీటి పారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. భూసేకరణ పూర్తయిన చోట్లా పరిహారం చెల్లింపులు చేసేందుకు, భూసేకరణ పనులు మొదలు పెట్టేందుకు నిధులు విడుదల చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సమీక్షా సమావేశం లో చర్చించిన అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.నీటి పారుదల శాఖ అధికారులు చిత్త శుద్ధితో , నిజాయితీ తో పూర్తి సమర్థత తో పని చేయాలనీ అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ పై ఇక్కడ సమీక్ష నిర్వహించడం రెండోసారి అని అన్నారు. పక్కనే గోదావరి ఉన్నా కన్నాయిగూడెం ప్రాంతం లో సాగునీరు అందడం లేదన్నారు. దేవాదుల ద్వారా రామప్ప చెరువు నిండితే ములుగు లోని పలు ప్రాంతాలు ముంపునకు గురవుతాయాన్నారు. తుపాకులగూడెం బ్యారేజ్ దేవాదుల బ్యారేజ్ నిర్మాణం కొరకు భూమి కోల్పోయిన రైతులకు మానవీయ కోణంలో ఆలోచించి తగినంత నష్టపరిహారం అందించాలన్నారు. మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరు నాగారంలలో కెనాల్స్ పై ఏర్పాటు చేసిన లిస్టులో సరిగా పనిచేయక తాగునీరు అందడం లేదన్నారు. పాకల ద్వారా నర్సంపేటకు నీరందిస్తూ కొత్తగూడెం కూడా సాగునీరు అందించేలా ప్రణాళిక చేయాలని కోరారు. పేదరికాన్ని తగ్గించడానికి సాగునీరు పెంచడమే పదమ కర్తవ్యమని అన్నారు.ములుగు జిల్లా కు సంపూర్ణంగా సాగునీరు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే సీతక్క చెప్పిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమీక్షా సమావేశం లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక, శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వారి వారి నియోజకవర్గాల పరిధిలో ఆయకట్టు విస్తీర్ణం, సాగునీటిపారుదల అంశాలను డిప్యూటీ సీ ఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆఖరు ఆయకట్టుకు దేవాదుల నీరు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ భీం ఘన్ పూర్ రిజర్వాయర్ కు సాగునీరు వచ్చేట్టు చర్యలు చేపట్టాలని కోరారు. దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన వివిధ దశలు, ఇప్పటి వరకూ పూర్తయిన వివిధ దశల పనులు, భూసేకరణ, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాగునీటిపారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు వివరించారు.ముందుగా మంత్రులు సమక్క సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించి, గంగారం లోని దేవాదుల ఇంటెక్ పంప్ హౌస్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.దేవాదుల పంపు హౌజ్ వద్ద మల్లంపల్లి మండల కొడిశల కుంటలో రూ. 2.7కోట్లతో చేపట్టిన 33/11 కెవి విద్యుత్తు ఉప కేంద్రం ను శిలా ఫలకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఇతర మంత్రులతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా ములుగు మండలంలోని గట్టమ్మ, బండారుపల్లి, జగ్గన్నపేట, లింగాల, నార్లపూర్, రొయ్యూరు, బుచ్చంపేట లలో రూ. 20.73 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు.సమీక్షా సమావేశం అనంతరం తుపాకులగూడెం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద నుండి హెలికాప్టర్ లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి లు హైదరాబాద్ కు బయలుదేరారు.మంత్రుల పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలో మంత్రుల పర్యటన ప్రశాంతంగా ముగిసిందిఈ సమావేశంలో ములుగు కలెక్టర్ దివాకర టీ.ఎస్., ములుగు ఇంచార్జీ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# నేడు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నేడు అనగా సోమవారం ఉదయం 10.00గంటలకు ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగనుంది. కావున ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం.గమనిక : లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రాగలరు.

## - మృతుల కుటుంబాలను పరామర్శించిన - రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం ) ఆగస్టు 10**

తాడ్వాయి మండలం లోని కోడిశాల గ్రామానికి చెందిన అంగన్ వాడి టీచర్ మొగుళ్ల పల్లి పద్మ నిన్న బైక్ ప్రమాదం లో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి శిశు సంక్షేమ శాఖ నుండి తక్షణ సాయం 20 వేల రూపాయల చెక్కును వారి కుటుంబానికి అందించిన మంత్రి సీతక్క గోవిందరావుపేట మండలం రాఘవ పట్నం గ్రామానికి చెందిన సువర్ణ పాక రంజిత్ కుమార్ మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు అదే విధంగా ములుగు పట్టణ కేంద్రానికి చెందిన మండల సదయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్ర పటం వద్ద నివాళులు అర్పించిన మంత్రి సీతక్క ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు ఇంచార్జి జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి తుల రవి.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పంటకు పెట్టుబడేది

## జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు

## ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి.. వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

## ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో

వెదజల్లటం ు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి

**హైదరాబాద్:**


అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది.కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.కూరగాయల అంటుకట్టు పద్ధతి చిన్న రైతులకు గేమ్ ఛేంజర్ అని ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రీసెర్చ్, ఇన్నోవేషన్) డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ తెలిపారు. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు.వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు.ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు.మరోవైపు విభిన్న వ్యవసాయ వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు.




# రంగుల రాజ్యానికి రారాజు కాపు రాజయ్య

శ్రావణమాసపు తొలివారపు వాన జల్లులతో తడిసిన మట్టివాసనతో 'ఎకోస్ ఆఫ్ ఫోక్ సోల్' పేరుతో కాపు రాజయ్య పెయింటింగ్ ప్రదర్శనలో ఆడబిడ్డలు అడవి నెమైళ్లె కనిపిస్తున్నారు. ఈ చిత్ర ప్రదర్శన మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కొలువుదీరింది. తెలంగాణ భాషా సాంస్కృతిక డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఐఏఎస్ జయేష్ రంజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రదర్శనలో రాజయ్య బతుకమ్మ, బోనాల పెయింటింగులు చూసి భావోద్వేగానికి గురైన మిట్టపల్లి సురేందర్.. 'ఎంతటి అందాల మహారాణివే నీ చుట్టూ పూలన్ని చెలికత్తలే' అంటూ తన పాటను రాజయ్యకు అంకితమిస్తూ, 'ముందుగా వచ్చిన పువ్వుల దీపావళి ఈ రాజయ్య పెయింటింగులు' అంటూ ముగించాడు. రాష్ట్రానికి రాజముద్ర వలె తెలంగాణ సంస్కృతికి రాజయ్య ముద్ర ఈ పెయింటింగ్‌లు అనడంలో అతిశయోక్తిలేదు. ఆ మధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్ వచ్చింది. బ్లౌజ్, చీరెల బార్డర్‌కు కాపు రాజయ్య బొమ్మలు.. ఆశ్చర్యపడ్డా! రాజయ్య గీసిన రంగురంగుల డిజైన్లతో రవికెలు, చీరెల డిజైన్లతో పల్లె మహిళల బొమ్మలు ఆధునిక స్త్రీల దుస్తులపై వాలి ఆశ్చర్యగొలిపాయి. అప్పటి-ఇప్పటి మహిళల మధ్య కాపు రాజయ్య ఒక వారధిగా ఉన్నట్లు తోచింది. వారి స్వస్థలం సిద్దిపేట. తెలుగురాష్ట్రాల్లో ఎములాడ రాజన్నను చిత్రించిన సిద్దిపేట రాజన్నను దైవ సమానంగా కొలిచే శిష్యులున్నారు. సిద్దిపేటలోని గ్రామీణ వృత్తికారులైన కంసాలి, వడ్రంగి, కుమ్మరి, చేనేత పనివారల్లోని హస్తకళా రూపాలను, జానపద వారసత్వంలోని గాఢతను అధ్యయనం చేసి బొమ్మలు గీసే రాజయ్యను.. ఎంతోమంది పట్టణానికి వచ్చి డబ్బు సంపాదించమని చెప్పినా రానని తిరస్కరించి సొంత ఊరిలోనే ఉండిపోయిన మహా మనిషి ఆయన.



## రిస్కీలైఫ్'కి జాతీయ పురస్కారం

నాలుగేళ్ల క్రితం ప్రముఖ డైరెక్టర్ శ్యాంబెనగల్‌ని ఇంటర్వ్యూ చేసినప్పుడు తెలంగాణ పల్లెల గురించి చెబుతూ.. సిద్దిపేటను ప్రత్యేకంగా ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలో సిద్దిపేట ప్రాంతంలోని అందమైన లాండ్‌స్కేప్ ఒక్క మైసూర్‌లో తప్ప ఎక్కడా లేదన్నాడు. రాజయ్య సిద్దిపేటను విడిచిరాకపోవడం ప్రకృతితో మమేకమైన ఒక దివ్యమైన అనుబంధం ఏదో ఉండి ఉంటుంది. సిద్దిపేటలోని మార్వాడీ ఇళ్ల గోడలపై ఉండే 'నకాషీ' చిత్రాల ప్రేరణతో రాజయ్య తన చుట్టూ నివసిస్తున్న జానపదుల అమాయకత్వానికి, ఆచార వ్యవహారాలకు ముగ్ధులై వాటినే తన చిత్రాలకు వస్తువులుగా చేసుకున్నారు. ఫోక్‌స్టైల్ విధానాన్ని ఆకళింపు చేసుకొని 'టెంపోరా' పద్ధతిలో 15 ఏండ్లపాటు వందలాది సీరిస్‌లు గీశారు. గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే 'రిస్కీలైఫ్' చిత్రానికిగాను రాజయ్యకు జాతీయ అవార్డు లభించింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రకళా సామ్రాజ్యానికి రారాజు అయిన రాజయ్య ఆధ్యాత్మిక చిత్రాలను సైతం గీశారు. 'నల్లమల కొండలు' అనే చిత్రంలో శేషుని నల్లమల కొండలాగ, తలపై తిరుమల క్షేత్రాన్ని, నడుముపై ఆహోబిల క్షేత్రాన్ని, తోకపై శ్రీశైలాన్ని చిత్రించారు. ఆ చిత్రాన్ని చూస్తే పరమ నాస్తికులు సైతం అప్రయత్నంగా 'నమో వేంకటేశాయ' అనక మానరు.



## అచ్చమైన తెలుగు జానపద సృష్టి

రాజయ్య చిత్రకళా ధర్మం ఆధునికం, ఆబ్‌స్ట్రాక్ట్, సంప్రదాయం, జానపదం అనే నాలుగు పాదాలపై నడిచింది. మొదట 'వాష్' పద్ధతిలో ఆ తరువాత 'నకాషీ' స్టైల్‌లో అనంతరం 'టెంపరీ' తరహాలో చిత్రాలు గీసిన రాజయ్య బొమ్మలు ఒక పిక్టోరియల్ లాంగ్వేజ్. వీటికి సొంత పదకోశం, వాక్య నిర్మాణం ఉంది. కళాకారుడు కర్తాభావన లేకుండా తానే కళగా మారితే తప్ప బొమ్మల్లో ఇంత గాఢత, గంభీరాన్ని సాధించడం అసంభవం. వేములవాడ, కొమురవెల్లి, కోణార్క్, తిరుమల గుడులు, బుద్ధుని మహాభినిష్క్రమణ, తాంత్రిక, మార్మిక గీతల్లో గీసిన బొమ్మలు చూసి తరించాల్సిందే. అరుదైన కళామూర్తుల వరుసలోని వారు, అచ్చమైన తెలుగు జానపద సృష్టి కాపు రాజయ్య. బతుకమ్మ, బోనాలు, మొహర్రం, ఎల్లమ్మ జోగి లాంటి అచ్చమైన తెలంగాణ పండుగలే కాదు వీధి నాటకం, బుర్రకథ, శారదగాండ్లు లాంటి మరెన్నో తెలుగు కళా వారసత్వ సంపదలను భారతీయ కళా సీమకు మొదటగా పరిచయం చేశారు. అంతేకాదు సబ్బండ వర్ణాల కులవృత్తుల్లో జీవిత సౌందర్యాలను, ఆటుపోట్లను భారతీయ కళా చరిత్రలో దృశ్యబద్ధం చేసిందీ రాజయ్యే.





## ఆ మాధుర్యాన్ని ఆస్వాదించండి

వీరు చేసిన కళా జీవన కృషికి తెలుగుజాతి చేతులెత్తి నమస్కరించాల్సిదే. సిద్దిపేట కళాభవన్ నుంచి సిటీ నడిబొడ్డుకు వచ్చిన ఈ ప్రదర్శనలో ఒక్కో పెయింటింగ్ ఒక్కో పువ్వువలే ఉండి మొత్తంగా ఈ ఎగ్జిబిషన్ కావురి హిల్స్ మీద నిండుగా పేర్చిన బతుకమ్మలా ఉంది. ఈ రోజే ఆఖరు. అద్భుతమైన, అరుదైన చిత్రాలను చూసి తరించే భాగ్యం కోల్పోకుండా వెళ్లి చూసిరండి. రంగుల్లో రంగరించిన జానపదుల జీవన మాధుర్యాన్ని ఒకసారి ఆస్వాదించి రండి..!



# భాగ్యనగరం ముంపు ప్రాంతాల విస్తృత పరిశీలన...సీఎం రేవంత్ రెడ్డి....



**అక్షర కలం /ప్రతినిధి:**

విరామం లేని వర్షాలతో రాష్ట్ర రాజధాని హై దరాబాద్ నగరం అతలాకుతలం అవుతోన్న విషయం తెలిసిందే. భారీ వర్షాలతో హైదరాబాద్ మహా నగ రం తడిసి ముద్దవుతున్న క్ర మంలో ఎడతెరపి లేకుండా ప్రతి రోజు నగరంలో ఏదో ఒక ప్రాంతం లో వరుస వర్షాలతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమ వుతూనే ఉన్నాయి.రహదారులపై సైతం భారీగా వర్షపు నీరు నిలిచిపో తుంది. డ్రైనేజీలోని మురుగు నీరు సైతం రహదారులపై కి వచ్చి భారీగా చేరుతుంది. అలాగే ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ సమస్య లు నిత్యకృత్యమవుతున్నాయి. అ టువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయి లో పర్యటించేందుకు సిద్ధమయ్యా రు. ఈ మేరకు ఆదివారం హైదరా బాద్‌లోని వరద ముంపు ప్రాంతాల ను ఉ న్నతాధికారులతో కలిసి ఆ యన స్వయంగా పరిశీలించారు. ఆ క్రమంలో బల్కంపేటలోని ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలి%శీ%చారు.అందులో భాగంగా బస్తీ వాసులతో ఆయన మాట్లాడారు. వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మంచి నీరు ఎలా వస్తుంది. అందులో ఏమైనా మురుగు నీరు క లుస్తుందా లేదా అంటూ వారిని స్వ యంగా అడిగి తెలుసుకున్నారు. అ లాగే అంతకుముందు అమీర్‌పేట మైత్రీవనం సమీపంలోని గంగూబా యి బస్తీ, బుద్ధ నగర్‌ను ఆయన సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి స మస్యలను వెంటనే యుద్ధ ప్రాతిప దికన పరిష్కరించాలని ఈ సంద ర్భంగా ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలాగే వర్షాల నేపథ్యంలో సహా యక చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ వరద ప్రభావంపై హైడ్రా కమీష నర్ స హా ఇతర అధికారులను ఆ యన వివరాలు అడిగి తెలుసుకు న్నారు. స్థానికంగా డ్రైనేజీ వ్యవస్థ ను సైతం ఆయన పరిశీలించారు. ముంపు సమస్య రాకుండా యుద్ధ ప్రాతి పదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించా రు. రేపు ఆ 11 జిల్లాలకు ఎల్లో అ లెర్ట్ ఈనెల 13న బంగాళాఖాతం లో మరో అల్పపీడనం ఏర్పడనున్న ట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ శాన్య బంగాళాఖాతం వరకు ద్రోణి కొనసాగుతుండగా, దాని ప్రభావం తో రాష్ట్రంలో వర్షాల అవకాశముం దని అంచనా వేసింది. కాగా ఈరో జు తెలంగాణలోని ములుగు, భద్రా ద్రి, ఖమ్మం, వికారాబాద్, సంగా రెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎ ల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కు రిసే అవకాశం ఉందని, అదేవిధంగా గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. రేపు రాష్ట్రంలోని 11 జిల్లాలకు ఎ ల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అ ప్రమత్తంగా ఉండి, అవసరమైతే త ప్ప బయటకు వెళ్లకూడదని వాతా వరణ శాఖ సూచించింది. భాగ్యనగరానికి మళ్ళీ వర్ష భ యం భయం%ా% .నగరంపై మళ్లీ వ ర్ష మేఘాలు కమ్ముకున్నాయి. మరో గంటలో హైదరాబాద్ వ్యాప్తంగా భా రీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇ ప్పటికే బోడుప్పల్, మేడిపల్లి, ఉప్ప ల్, రామంతాపూర్, పీర్జాదిగూడ, కుత్బుల్లాపూర్, బహదూర్‌పురా ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది.తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందు న జీహెచ్ఎంసీ ప్రజలకు అప్రమత్తం చేస్తూ సూచనలు జారీ చేసింది. అత్యవసర పరిస్థితులు తప్ప బ యటకు రావద్దని, వర్షం సమయం లో విద్యుత్ స్తంభాలు, చెట్లు, బహి రంగ ప్రదేశాలకు దూరంగా ఉండాల ని సూచించింది. రోడ్లపై నీరు నిలిచే అవకాశముండడంతో వాహనదారు లు జాగ్రత్తగా ప్రయాణించాలంటూ హెచ్చరించింది.రెస్క్యూ బృందాలు, మోన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు ఫీ ల్డ్‌లో సిద్ధంగా ఉన్నాయని, ఎలాంటి అత్యవసర సమస్యల కోసం 040–21111111 లేదా 100 నంబర్లకు కాల్ చేయవచ్చని జీహెచ్ఎంసీ తెలిపింది.

## నా ఆత్మ విశ్వాసంపై దెబ్బ

యష్‌రాజ్ ఫిల్మ్స్ సీరియర్ కాస్టింగ్ డైరెక్టర్ షానూ శర్మ.. తన ఆత్మవిశ్వాసంపై దెబ్బ కొట్టిందంటూ మీర్జాపూర్ నటి ఇషా తల్వార్ ఆరోపిస్తున్నది. ఆడిషన్స్ సందర్భంగా తనను ఇబ్బంది పెట్టేలా వ్యవహరించిందంటూ చెప్పుకొచ్చింది. ఇందుకు సంబంధించి.. తన అనుభవాన్ని 'ఇన్‌స్టా'లో పంచుకున్నది.షానూ శర్మ.. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్‌లో సీనియర్ కాస్టింగ్ డైరెక్టర్‌గా చాలా ఏళ్లుగాపనిచేస్తున్నది. ఎంతోమంది కొత్తవారి ప్రతిభను వెలికితీసి.. బీటౌన్‌కు అందించింది. రణ్‌వీర్ సింగ్, అనుష్క శర్మ, భూమి పెడ్నేకర్ లాంటి సీనియర్ నటులను బాలీవుడ్‌కు పరిచయం చేసింది. తాజాగా, 'సయ్యార' స్టార్లు అహాన్ పాండే, అనీత్ పడ్డాలనూ వెలుగులోకి తీసుకొచ్చింది. అయితే, తన విషయంలో మాత్రం షానూ శర్మ నెగెటివ్‌గా ప్రవర్తించిందంటూ ఇషా తల్వార్ చెబుతున్నది.'ఒక సినిమాకు సంబంధించి.. షానూ శర్మ నాకు ఆడిషన్ నిర్వహించింది. స్టూడియోలో కాకుండా.. ముంబయి వెర్సోవాలోని 'మియా కుసినా' రెస్టారెంట్లో ఆ ఆడిషన్ జరిగింది. ఎప్పుడూ బిజీగా ఉండే ఆ రెస్టారెంట్‌లో కూర్చొని.. నా టేబుల్ చుట్టూ కస్టమర్లు భోజనం చేస్తున్నప్పుడు 'ఏడుస్తున్న సన్నివేశం'లో నటించాలని షానూ నాతో చెప్పింది' అంటూ ఇషా తల్వార్ 'ఇన్‌స్టా'లో రాసుకొచ్చింది. అంతేకాకుండా.. ఒక నటికి ఎటువంటి అభ్యంతరాలు ఉండకూడదనీ, అందుకే.. ఇలాంటి వాతావరణంలో నటించి చూపించాలని షానూ చెప్పిందట.'ఆమె మాటలు నాకు గందరగోళంగా, వింతగా అనిపించాయి. ఒక సీనియర్ కాస్టింగ్ డైరెక్టర్.. ఒక కొత్త నటితో ఇలా ఎందుకు వ్యవహరించిందో నాకు అర్థం కాలేదు' అంటూ చెప్పుకొచ్చింది. కొత్తవారికి నిజమైన లొకేషన్‌లోనే ఆడిషన్ చేయాలనుకుంటే.. ఆ లొకేషన్‌ను సినిమా బృందం అధీనంలోకి తెచ్చుకోవాలనీ, చుట్టూ జూనియర్ ఆర్టిస్టులు, సినిమా క్రూ ఉండేలా చూసుకోవాలని అంటున్నది. అయితే, సినిమాకు సంబంధం లేనివాళ్ల మధ్య.. ఓ హొటల్‌లో ఆడిషన్ నిర్వహించడం వల్ల తన ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదనీ, తాను ఆడిషన్‌లో పాల్గొనలేక పోయానని వాపోయింది.



# కుంగిన బ్రిడ్జి ని పరిశీలంచిన భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నాయకుల బృందం

**ముందస్తు ప్రణాళిక లేకుండా బ్రిడ్జి పనులు ప్రారంభించడం ప్రధాన కారణం.**

**గుత్తేదారు,అధికారుల సమన్వయ లోపం,ప్రభుత్వం నిర్లక్ష్యం వలన కుంగిన బ్రిడ్జి.**

**జాతీయ రహదారి పైన కుంగిన బ్రిడ్జిని పట్టించుకోని ప్రభుత్వం.**

**ములుగు జిల్లా ప్రతినిధి( అక్షర కలం )**



రెండు రోజుల క్రితం జాతీయ రహదారి(163) పైన జేడీ మల్లంపల్లి సమీపంలో కుంగిన బ్రిడ్జిని ఉదయం స్థానిక బారాస మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మరియు మండలానికి చెందిన పలువురు నాయకులతో కలిసి కుంగిన బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జిని పరిశీలించిన భారాస నాయకుల బృందం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను తెలుసుకొని బ్రిడ్జి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా బారాస నాయకులు మాట్లాడుతూ జాతీయ రహదారి పైన అనేక రోజులుగా కుంగిన బ్రిడ్జిని సరియైన సమయంలో ముందస్తు ప్రణాళిక లేకుండా వర్షాకాల సీజన్ సమీపించిన వేళ పనులు ప్రారంభించడంతో ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జి కి ప్రక్కన చుట్టుపక్కల ఉన్న మట్టి తడిసి మట్టి కొట్టుకపోవడంతో బ్రిడ్జి కొంగుబాటుకు ప్రధాన కారణమని వారు తెలిపారు అంతేకాకుండా ఎండాకాలం మరియు వాతావరణం మంచిగా ఉన్న సమయంలో బ్రిడ్జి పనులు ప్రారంభించకపోవడం కూడా కారణమని అన్నారు.జాతీయ రహదారి పైన అధిక లోడు తో ఇసుక లారీలు వెళుతుంటే బ్రిడ్జి బలహీనంగా ఉందని తెలిసి కూడా అధికారులు సకాలంలో తగు చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వం సైతం ఇసుక రవాణాతో వచ్చేటువంటి ఆదాయం పైనే దృష్టి పెట్టిందే తప్ప బ్రిడ్జి యొక్క నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేసిందని వారు మండిపడ్డారు.బ్రిడ్జి పై నుండి రోజువారీగా వందలాది వాహనాలు వెళ్తున్న అధికారులు ఎప్పటికప్పుడు బ్రిడ్జిని పరిశీలించలేదని అన్నారు. జాతీయ రహదారి పనులు జరుగుతుండగా, మరమ్మత్తులు సైతం చేస్తుండగా అనేక రకాలుగా ప్రయాణికులు అవస్థలు పడుతూ ఎలాగోలాగా ప్రయాణం చేసేవారు కానీ ఇప్పుడు వర్షాకాల సీజన్లో, పండగ వేళలో బ్రిడ్జి కుంగి ములుగు నుండి హనుమకొండ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు భూపాల్ నగర్,రామచంద్రాపూర్,శ్రీనగర్ మీదుగా వెళ్లడానికి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. హనుమకొండ నుండి ములుగు వైపునకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, సుదూర ప్రాంతాలైన ఎటునాగారం మంగపేట వాజేడు వెంకటాపురం మరియు మణుగూరు వైపు వెళ్లే ఆర్టీసీ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత భారాస ప్రభుత్వ హయాంలో అనేక రోడ్లు నిర్మాణ పనులు,బ్రిడ్జి నిర్మాణ పనులు జరిగిన ఆర్టీసీ ప్రయాణికులకు జాతీయ రహదారి పైన వచ్చి పోయే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా పనులు జరిగేదని అన్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని ఆర్టీసీ ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి గుత్తేదారితో సమన్వయ చేసుకొని పనులను మొదలుపెట్టి ప్రయాణికులకు రాకపోకులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన బ్రిడ్జి పనులు చేయాలని సూచించారు.అంతేకాకుండా స్వయంగా మంత్రి వర్యులు సీతక్క గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు జిల్లాలో ఇలా జరగడం విశేషమని అన్నారు. మంత్రి సీతక్కకుంగిన బ్రిడ్జిని పరిశీలించి రాబోయే మహా జాతరైన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఇబ్బందులు కలగకుండా మేడారం జాతరకు వచ్చి భక్తుల యొక్క సౌకర్యార్థం ములుగు జిల్లాకు వచ్చేటువంటి వాహనాల, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా భారాస నాయకులు డిమాండ్ చేశారు.లేనియెడల ప్రజల తరుపున నిలబడి ప్రజా సమస్యలపై,ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యల పైన నూతన బ్రిడ్జి నిర్మించే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ప్రజల తరఫున పోరాటం చేస్తుంది అని ఈ సందర్భంగా ప్రభుత్వానికి బి ఆర్ ఎస్ నాయకులు తెలియజేశారు. కుంగిన బ్రిడ్జిని పరిశీలించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చందా కుమార్ మరియు నాయకులు చిట్టి రెడ్డి మల్లా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,హరినాధం, మనోహర్ స్వామి,చోటు,సురేష్, మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుందాం...

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భముగా కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసిన...ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి**

**గిరిజనులందరికీ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు**

**ఏటూరునాగారం మరియు ములుగు మండల కేంద్రాల్లో ఆదివాసీ దినోత్సవ సంబరాలు...**

**ఆధునీకరణకు ఇంకా దూరంగానే బ్రతుకుతున్న గిరిజనులు...**

**గిరిజన హక్కుల సంరక్షణకై ఐకమత్యంతో పోరాడుదాం..**

**ఆదివాసీల సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యం...**

**ములుగు జిల్లాప్రతినిధి( అక్షర కలం )**



ములుగు జిల్లాఏటూరునాగారం మండల కేంద్రాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భముగా ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి గిరిజనులందరికీ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భముగా రేగ కళ్యాణి గారు మాట్లాడుతూ ఆదివాసులు అడవితల్లి ముద్దుబిడ్డలు, ఈ సమాజానికి మూలవారసులు, భారతదేశానికి అసలు వారసులు, నీతినిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని, ప్రాచీన చరిత్రకు, సంస్కృతికి, సాంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువ్టుటద్దం ఈ ఆదివాసీలు అని అన్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో తమ మనుగడ కోసం, అస్థిత్వం కోసం అల్లాడిపోతూ సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనాలో అంతం అవుతున్నారు గిరిజనులు అని అన్నారు. క్రీ.శ 1240 నుండి 1750 వరకు ఉన్న మధ్య కాలంలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా విలసిల్లిన గోండ్వాన రాజ్యాలను ఏలిన ఆదివాసులు నేడు ఈ దోపిడీ నాగరిక సమాజం పరిణామక్రమంలో తమ మనుగడ, అస్థిత్వం, జీవన విధానం విధ్వంసమై పాలకుల చేత అణచివేయబడి, గిరిజనేతర నాగరిక సమాజం చేత దోపిడీకి గురవుతూ అంతరించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా వలసవాద దోపిడీకి వ్యతిరేకంగా, సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీలు నేడు ఈ ఆధునిక నాగరిక ప్రజాస్వామిక యుగంలో తమ జీవించే హక్కు కోసం పోరాడి అలసిసొలసి ఆవిరైపోతున్నారు అని అన్నారు. నేడు ప్రపంచంలో, దేశంలో, రాష్ట్రంలో, జిల్లాల్లో ఎక్కడైనా సరే ఆదివాసీలు అస్థిత్వం అంచులో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. తరతరాలుగా అడవిలో కొండలలో జంతువులతో మమేకమై వాటితో అవినాభావ సంబంధం కలిగి సహజీవనం గడిపే ఆదివాసీలు దుర్భరమైన జీవితాలు గడుపుతున్న నేపథ్యంలో ఆదివాసులు సాంప్రదాయ పోరాటాలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఆదివాసుల వారసత్వపు హక్కులు, అటవి వనరుల హక్కులకు సంబంధించిన తదితర సమస్యలపై1982 ఆగస్టు 9న జెనివాలో 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని నిర్వహించి ఇందులో 140 దేశాల ప్రతినిధులు పాల్గొని 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది అని అన్నారు. ఇకనుండి ఆదివాసీలు ఐకమత్యంగా ఉండి ఆదివాసీల సమస్యలను పరిష్కరించుకోవాలి అని, ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడానికి కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ గారితో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు మరియు ప్రజా సంఘాలు, ఆదివాసీ సంఘాలు అందరూ పాల్గొన్నారు.

# గ్రే హెయిర్.. గ్రేట్ ఆర్టిస్ట్

సినీ పరిశ్రమ అంటేనే.. గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందంగా కనిపించేవారికే అవకాశాలు ఎక్కువ. అందుకే.. నిత్య యవ్వనంగా కనిపించడానికి సినీతారలు నానా తంటాలు పడుతుంటారు. కాస్మెటిక్ సర్జరీలు, ఫిల్లర్లు, బోటాక్స్‌లను ఆశ్రయిస్తారు. కానీ, కొందరు మాత్రం సహజసిద్ధమైన సౌందర్యంతోనే.. అభిమానులను అలరిస్తారు. జుట్టు నెరిసినా, ముఖంపై ముడతలు పడుతున్నా.. అందంగానే కనిపిస్తారు. అలాంటివారిలో ఒకరు.. బాలీవుడ్ సీనియర్ నటి, దర్శకురాలు రత్నా పాఠక్. గ్లామర్ పరిశ్రమలో పనిచేస్తూ.. జుట్టుకు రంగు వేయకూడదనీ, తన వయస్సును ఏమాత్రం దాచకూడదని గతంలోనే నిర్ణయించుకున్నది. ఆ నిర్ణయం వెనకగల కారణాన్ని.. తాజాగా మీడియాతో పంచుకున్నది.తన భర్త, నటుడు నసీరుద్దీన్ షా సలహాతోనే జుట్టుకు రంగు వేయవద్దని నిర్ణయించుకున్నదట రత్నా పాఠక్. దాని ఫలితంగా ఇండస్ట్రీలో అవకాశాలు తగ్గినప్పటికీ.. జీవితంలో వచ్చే మార్పులను గుర్తించడంలో సహాయపడిందని అంటున్నది. దాదాపు దశాబ్ద కాలంగా గ్రే హెయిర్ (తెల్ల జుట్టు)తోనే కనిపిస్తున్నది రత్నా. దాంతో.. ఆమెకు అది ఓ సిగ్నేచర్ హెయిర్ స్టయిల్‌గా మారిపోయింది. "నటీ నటులు తమ వయసును స్వీకరించడం, అంగీకరించడం చాలాకష్టం. కానీ, అవన్నీ మన జీవితంలో తప్పకుండా వచ్చే మార్పులు. వాటినుండి ఎంతకాలమని దూరంగా ఉండగలరు? అంతేకాదు, ఆ మార్పులతో పోరాడటానికి ప్రయత్నిస్తే.. మీరు మూరు?లుగా కనిపిస్తారు" అంటూ చెప్పుకొచ్చింది.అయితే.. జుట్టుకు రంగు వేయడం మానేసినప్పటి నుంచీ తనకు సినిమా అవకాశాలు తగ్గాయనీ, తాను 'అమ్మమ్మ–నానమ్మ'ల విభాగంలోకి మారిపోయానని అంటున్నది. "టాలెంట్ ఉన్నా.. మంచి పాత్రలు దొరకని పరిశ్రమలో ఉన్నాం. ఇప్పుడు నేను 'అమ్మమ్మ–నానమ్మ'ల విభాగంలో ఉన్నా. మన సినిమాల్లో ఆ పాత్రలకు ఎలాంటి ప్రాధాన్యం ఉందో అందరికీ తెలిసిందే!" అంటూ వాపోయింది. ఇక రత్నా పాఠక్ షా సినిమాల విషయానికి వస్తే.. 1980లలో వచ్చిన టీవీ సీరియల్ 'ఇదర్ ఉదర్'తో నటనారంగానికి పరిచయమైంది. 1983లో 'మండి' సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. విలక్షణ నటుడు నసీరుద్దిన్ షాను ప్రేమ వివాహం చేసుకున్నది. మంచిమంచి పాత్రలు పోషిస్తూ.. తానూ విలక్షణ నటినేనని నిరూపించుకుంది.



# సిపిఎం సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య మృతి

**– నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే నరేందర్,వజ్జా రామారావు.**

**అక్షర కలం/ కారేపల్లి:**



కారేపల్లి: సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త ఉసిరికాయలపల్లి కి చెందిన పోతురాజు పుల్లయ్య(40) ఆదివారం మృతి చెందారు. గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతురాజు పుల్లయ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, దాసరి మల్లయ్య, మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర భూస్వామ్య పెద్దలందరికీ వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్బంధాలు కొనసాగిన ఈ ప్రాంతంలో అమర జీవుల బాటలో నడిచిన పోతురాజు కుటుంబం తండ్రి పోతురాజు కోటయ్య పార్టీ సభ్యుడుగా తదుపరి పుల్లయ్య పార్టీ సభ్యుడుగా శాఖ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులకు గెలుపుకు ఎనలేని కృషి చేశాడని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోతురాజు పుల్లయ్య కడవరకు పోరాడారని ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటన్నారు. పుల్లయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మృతునీకు భార్య దేవి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వజ్జా రామారావు, శాఖ కార్యదర్శులు తేజావత్ చందర్, దాసరి సైదులు, నాయకులు పచ్చిపాల రమేష్, వెంకన్న, నరసయ్య, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మూడు మోహన్. జాల సాంబ, మృతుడి సోదరులు సైదులు, నాగార్జున్ అంతిమయాత్రలో బంధుమిత్రులు గ్రామస్తులుపాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన...తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్...



**అక్షర కలం/ ప్రతినిధి :**

హైద్రాబాద్ పట్టణంలోని సాగర్ రింగ్ రోడ్డు సమీపంలో గల కెకె గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మునుగోడు బిఆర్ యస్ విద్యార్థి నాయకుడు రాఘువ %-% సహస్ర వివాహ మహోత్సవానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ గారు, నల్లగొండ బిఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్ గారు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో వివాహానికి హాజరయ్యారు.

# మండల కేంద్రంలో ఘనంగా శీత్ల భవాని పుజా కార్యక్రమం.



**అక్షర కలం,కొండమల్లేపల్లి.**

గిరిజనులు ప్రతి ఏటా నిర్వహించే సీత్లాభవాని పండుగను కొండమల్లేపల్లి మండలంలోని బంజారా భవన్ వద్ద బంజారా సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు, పశుపక్ష్యాధులు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని, వర్షాలు కురవాలని గిరిజన నాయకులు సీత్ల భవానీకి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్, మల్లేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు , బంజారా సంఘం ఉద్యోగస్తులు, బావోజిలు, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో ముత్యాలమ్మ బోనాలు

**అక్షర కలం /ప్రతినిధి :**

శ్రావణ పర్వదినం సందర్భంగా, నల్గొండలోని ఖతల్‌గూడలోని 11వ వార్డులో పట్టణ ప్రజలు అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు...తరువాత, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వేడుకలు జరుపుకున్నారు.



# దక్షిణ భారత సాహిత్య సమ్మేళనానికి ఎన్ జి కళాశాల అధ్యాపకుడు

**నల్లగొండ,అక్షర కలం/ ప్రతినిధి :**



నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు డా. డా. వెల్దండి శ్రీధర్ ఈ నెల 8,9,10 తేదీలలో బెంగళూర్ లో జరిగిన బుక్ బ్రహ్మ దక్షణ భారత సాహిత్య సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సాహిత్య సమ్మేళనంలో 'తెలుగు సాహిత్యం–తెలంగాణ ప్రత్యేకతలు' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొని తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ చర్చా కార్యక్రమంలో ప్రముఖ విమర్శకులు డా. కె. శ్రీనివాస్, సాహిత్య చరిత్రకారులు డా. సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, స్త్రీవాద రచయిత్రి డా. షాజహానతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ కథ, నవల ప్రక్రియల్లోని ప్రత్యేకతలను గురించి శ్రీధర్ మాట్లాడుతూ భాష, సంస్కృతి, తెలంగాణ జీవితాన్ని ఇక్కడి కథకులు ఎంతో ప్రత్యేకంగా చిత్రించారని అన్నారు. ఆంధ్రా ప్రాంతంతో పోల్చినపుడు తెలంగాణలో అంత బలమైన మధ్యతరగతి లేకపోయినా పూర్తిగా ఏమి లేకుండా లేదని అయితే దాన్ని విమర్శకులు పట్టించుకోవాలసినంత పట్టించుకోలేదని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి, దరణికోట శ్రీనివాసులు, నందగిరి వెంకటరావు లాంటివారి కథల్లో మధ్యతరగతి జీవితం అద్భుతంగా చిత్రించంబడిందని అన్నారు. పెద్దింటి అశోక్ కుమార్, బియస్ రాములు, కాలువ మల్లయ్య, బెజ్జరపు రవీందర్ లాంటి వాళ్ళు తరువాత కాలంలో మధ్యతరగతి జీవితాలను కథలుగా మలిచారని అన్నారు. తెలంగాణలో మధ్యతరగతి లేకపోవడం కూడా బలమేనని అభిప్రాయపడ్డారు. 1980ల తరువాత అనేక మంది బహుజన రచయితలు కథా రచనలోకి వచ్చి ఎన్నో మధ్యతరగతి కథలు రాశారని అన్నారు. తమిళం, కన్నడం, మలయాళం, తెలుగు భాషా రచయితలు పాల్గొన్న దక్షణ భారత సాహిత్య సమ్మేళనంలో డా. వెల్దండి శ్రీధర్ పాల్గొనడం పట్ల నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినంచారు. వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్, ఆర్ట్స్ వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణాధికారి బత్తిని నాగరాజు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. వై. వి. ఆర్. ప్రసన్న కుమార్, ఇతర అధ్యాపకులు కూడా శ్రీధర్ ను అభినందించారు.






# మియాపూర్‌లో శ్రీ గంగాస్ కన్సల్టెన్సీ ఘన ప్రారంభం



**శేరిలింగంపల్లి, అక్షర కలం**

మియాపూర్ గ్రామంలో శ్రీ గంగాస్ కన్సల్టెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. టీఎన్ నగర్‌కు చెందిన శ్రీ గంగాధర్ సోంటెన ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో మియాపూర్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. కొత్త వ్యాపార ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రేయస్సు మరియు అభివృద్ధికి ప్రతీకగా మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ పెద్దలు రాచమల్ల కృష్ణపటేల్, అకుల లక్ష్మణ్, అశోక్,వినోద్ చౌదరి, వంశి, ప్రవీణ్, తులసి, తదితరులు పాల్గొని కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు.

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

**కాకుల మర్రి లక్ష్మణ్ బాబు .. ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు**

**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం ) ఆగస్టు 10 :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారింది అని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేశారు అంటూ ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమరి లక్ష్మణ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను బీఆర్ఎస్ ముందుండి పరిష్కరిస్తుందని ఆమె ఇచ్చారు . ప్రభుత్వం ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్లు రోడ్డుపై పడ్డారని వారికి ప్రత్యామ్నాయ స్కీములు పెట్టి కావలసిన ఏ షరతులు లేకుండా బ్యాంకు లోన్స్ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ఏడాదికి రూ. 12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు ప్రభుత్వం ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాటా మాట్లాడడం లేదు. ఆటో కార్మికులు పోషణ భారంగామారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారుఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది అని ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రతి మండలం నుండి ఆటో డ్రైవర్లతో ధర్నాలు ర్యాలీలు పిలుపునిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ,





**అక్షర కలం/ప్రతినిధి :**

నల్గొండ ప్ర భుత్వ ప్రధానా ఆసుపత్రి ద్వా రా ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ఆదివారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఐ సీ యూ, ఏ ఎం సి యు,సర్జికల్ వార్డు, మెడికల్ వార్డ్, రేడియాలజీ, త ది తర విభాగాలను తనిఖీచేసి డాక్ట ర్లు, నర్సులతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ఐసీయూ, రేడియాల జీ, తదితర విభాగాలలో ఎంత మం ది పేషెంట్స్ ఉన్నారని ఐసియులో ఎన్ని బెడ్లు ఉన్నాయని అడిగి తె లుసుకున్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955